

విశాలాంధ్ర

వైఎస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

బుధవారం, 3 నవంబర్ 2025 — 8 పేజీలు

ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర-గోపవరం: బద్వేల్‌లోని ప్రభుత్వ వైద్యశాలను ఎమ్మెల్యే డా.సుధ మంగళవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అక్కడి ప్రజలతో, రోగులతో మాట్లాడుతూ అక్కడ అందుతున్న సేవలను గురించి ఆరా తీయడం జరిగింది. జనరల్ వార్డు, ఓ.పినీ, రిజిస్టర్‌ను పరిశీలించారు. డయాలసిస్ యూనిట్‌ను పరిశీలించి అక్కడ అందుతున్న డయాలసిస్ సేవలు గురించిఅడిగి తెలుసుకున్నారు. డాక్టర్స్‌తో మాట్లాడుతూ వచ్చే ప్రజల పట్ల ఆప్యాయంగా పలకరిస్తూ పేద ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రాజగోపాల్‌రెడ్డి, మున్సిపాలిటీ అధ్యక్షుడు సుందర రామిరెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ సాయికృష్ణ, మున్సిపాలిటీ ఉపాధ్యక్షుడు సునీల్, కౌన్సిలర్ మౌలాలి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

వ్యవసాయ రంగాన్ని లాభసాటిగా మార్చేందుకు చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర-రాయచోటి: వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి, లాభసాటిగా మార్చేందుకు చర్యలు తీసుకోవాలి జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ అధికారులకు ఆదేశించారు. మంగళవారం ఉదయం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి ప్రైమరీ సెక్టార్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి, జిల్లా ఉద్యాన శాఖ అధికారి, సిరి కల్చర్అధికారి, ఏపీఎమ్ఐపి పిడి, పశుసంవర్ధక శాఖ,మత్స్య శాఖ, సహకార శాఖ, మార్కెటింగ్, డిఆర్ డిఏ, మార్క్‌ఫెడ్ డిఎం, ప్రైమరీ సెక్టార్ల అధికారులు, మండల వ్యవసాయ అధికారులు, విలేజ్ అగ్రికల్చర్, హార్టికల్చర్ అసిస్టెంట్లు, తదితరులతో వీడియో కాన్ఫరెన్స్ జాయింట్ కలెక్టర్ రాజేంద్రన్ తో కలిసి సమీక్షా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో జిల్లాలో 271 రైతు సేవ కేంద్రాల్లో ఈ నెల 3న నిర్వహించే రైతన్న మీకోసం కార్యక్రమంలో వ్యవసాయ అనుబంధ శాఖల సిబ్బంది పాల్గొని ఈ వర్క్ షాప్ లో రబీ, ఖరీఫ్ పంటల యాక్షన్ ప్లాన్, వివిధ రకాల అంశాలపై రైతులతో సలహాలు సూచనలు తీసుకొని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ అన్నారు. ఈ రైతుల ఆదాయం పెంపు లక్ష్యంతో ప్రభుత్వం చేపడుతున్న పథకాలు, సాంకేతిక పద్ధతులు, ఆధునిక సాగు విధానాలు గ్రామ గ్రామానికీ చేరేలా అవగాహన కార్యక్రమాలు అత్యంత అవసరమని పేర్కొన్నారు. జిల్లాలో రైతుల జిడిపి పెంపు ప్రధాన లక్ష్యంగా తీసుకొని మండల స్థాయి, జిల్లా స్థాయి కార్యాచరణ ప్రణాళికలను సంబంధిత అధికారులు రూపొందించి అమలు చేయాలని ఆదేశించారు. వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి, రైతుల ఆదాయ పెంపు లక్ష్యాన్ని సాధించేందుకు అన్ని శాఖలు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని ఎంఐ ట్యాంకులను నింపేందుకు రైతులలో అవగహన కల్పించి చెరువులకు నీరు అందించేందుకు సప్లై చానల్స్ వాగులు, వంకల ద్వారా చెరువులను నింపి భూగర్భ జలాలను పెంచేందుకు చర్యలు తీసుకోవాలని సంబందిత అధికారులను ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జి.శివ నారాయణ, ఉద్యాన శాఖ, సిరి కల్చర్, ఏపీఎమ్ఐపి, పశుసంవర్ధక శాఖ, మత్స్య శాఖ, సహకార శాఖ, మార్కెటింగ్, డిఆర్ డిఏ, మార్క్‌ఫెడ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కోటి సంతకాల ఉద్యమం ఏమైందో..?



విశాలాంధ్ర-వేంపల్లి: వైసిపి అధినేత జగన్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కోటి సంతకాల ఉద్యమం ఏమైందోనని అటు రాజకీయ వర్గాల్లో ఇటు ప్రజల్లో చర్చ నడుస్తోంది. రాష్ట్ర రాజకీయాల్లో పెద్ద చర్చనీయాంశంగా మారిన కోటి సంతకాల ఉద్యమం ఇప్పుడు ఆసక్తిగా మారిందని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రతిష్మాత్మకంగా ప్రారంభించిన ఈ ఉద్యమం ఏమైందన్న ప్రశ్న రాష్ట్రవ్యాప్తంగా ఉత్పన్నమవుతోంది.

పిపిపి విధానంపై వైసిపి వ్యతిరేకత

ప్రస్తుత కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన వెంటనే రాష్ట్రంలోని అన్ని వైద్య కళాశాలలను ప్రభుత్వ ప్రైవేటు భాగస్వామ్యంతో (పిపిపి) నడపాలనే ఆలోచనను ముందుపెట్టింది. దీని ద్వారా మరింత నాణ్యమైన వైద్య విద్య అందుతుందని ప్రభుత్వం అభిప్రాయపడింది. అయితే ఈ ప్రతిపాదనను వైసిపి పూర్తిగా వ్యతిరేకించింది. తన పాలనలో కొత్తగా స్థాపించిన వైద్య కళాశాలలను పిపిపి మోడల్‌లోకి మార్చడాన్ని జగన్ తీవ్రంగా విమర్శించారు. పేద, మధ్యతరగతి విద్యార్థులకు వైద్య విద్య అందుబాటులో ఉండాలంటే ప్రభుత్వం ప్రత్యక్షంగా నిర్వహణ చేపట్టాలని ఆయన అభిప్రాయపడ్డారు.

ప్రచార యాత్రలా సాగిన సంతకాల సేకరణ

ఈ సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు వైసిపి రాష్ట్రవ్యాప్తంగా కోటి సంతకాల ఉద్యమం చేపట్టింది. పిపిపి విధానం పేదలపై భారమవుతుందని, ప్రభుత్వ వైద్య విద్యను ప్రైవేటు చేతుల్లోకి నెట్టివేస్తుందనే వాదనలతో పార్టీ శ్రేణులు ఇంటింటికి వెళ్లి సంతకాలు సేకరించారు

అనుకున్న స్థాయిలో స్పందన లేకపోవడం?

అయితే ఈ ఉద్యమం జగన్ అనుకున్నంత స్థాయిలో జోరును అందుకోలేదనే ప్రచారం పార్టీ అంతర్గతంగా వినిపిస్తోంది. వైసిపి శ్రేణుల పనితీరుపై జగన్ అసంతృప్తిగా ఉన్నారన్న వార్తలు వెలువడుతున్నాయి. ప్రజల మద్దతు ఎంత మేర లభించిందన్న స్పష్టత పార్టీకి రాకపోవడం కూడా చర్చనీయాంశమైంది.

సమయం ప్రతికూలం.. వరుస తుఫానుల ప్రభావం...

కోటి సంతకాల ఉద్యమం సాగుతున్న సమయంలో రాష్ట్రం వరుస తుఫానులతో తీవ్రంగా దెబ్బతింది. రైతాంగం నష్టాల్లో కూరుకుపోయింది. గ్రామాల్లో ప్రజలు తమ ప్రాణాలు, పంటలు, ఇళ్లను కాపాడుకునే పనుల్లో నిమగ్నమై ఉన్న సమయంలో రాజకీయ ఉద్యమానికి పెద్దగా స్పందించకపోవడం సహజమని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

ఉద్యమ భవిష్యత్తు ఏదీ?

కోటి సంతకాల ఉద్యమం ఆశించిన స్థాయికి చేరకపోయినా, పిపిపి విధానంపై వైసిపి వ్యతిరేకత మాత్రం కొనసాగుతూనే ఉంది. ఈ ఉద్యమాన్ని మరింత విస్తరించేందుకు వైసిపి కొత్త వ్యూహాలను అవలంబిస్తుందా? లేదా ప్రజల నుంచి వచ్చిన స్పందనను బట్టి పార్టీ దిశ మార్చుకుంటుందా? రాబోయే రోజుల్లో జగన్ తీసుకునే నిర్ణయాలపై ఈ ఉద్యమం భవిష్యత్తు ఆధారపడి ఉందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

సాంఘిక సంక్షేమ హాస్టళ్లు రాష్ట్రానికే ఆదర్శం కావలి: ఎమ్మెల్సీ

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల సాంఘిక సంక్షేమ హాస్టళ్లు ఆంధ్రపదేశ్‌కు ఆదర్శం కావాలని ఎమ్మెల్సీ భూమిరెడ్డి పేర్కొన్నారు. స్థానిక ఆర్అండ్‌బి అతిథి గృహంలో మంగళవారం ఎస్సీ, ఎస్టీ, బీసీ హాస్టళ్ల వార్డెన్లతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా హాస్టళ్లలో జరుగుతున్న తప్పులను సరిదిద్దుకోవాలని సూచించారు. విద్యార్థుల సంక్షేమ విషయంలో ప్రభుత్వానికి ఎలాంటి రాజీ లేదని ఆయన స్పష్టం చేశారు. అన్ని హాస్టళ్లలో వచ్చిన సమస్యలను ఒక్కో వార్డెన్ నుండి ప్రత్యక్షంగా వివరాలు తెలుసుకుని, వెంటనే పరిష్కార చర్యలు తీసుకోవాలని సంబంధిత ఉన్నతాధికారులకు ఆదేశాలు జారీ చేశారు. హాస్టల్ నిర్వహణలో పారదర్శకత, సమయానుసారం ఆహార సరఫరా, అవసరమైన మరమ్మతులపై వేగంగా చర్యలు తీసుకోవాలని సూచించారు.

మదనపల్లి జిల్లా ఏర్పాటులో ఎమ్మెల్యే కృషి ప్రశంసనీయం

విశాలాంధ్ర-మదనపల్లె: 12లక్షల మంది ప్రజల ఆకాంక్షలను నెరవేస్తూ కూటమి ప్రభుత్వం ఏర్పడ్డ 17 నెలల్లో మదనపల్లి జిల్లా కేంద్రంగా ప్రకటిస్తూ తంబళ్లపల్లె, పీలేరు, పుంగనూరు, మదనపల్లి నియోజకవర్గాలను మదనపల్లి జిల్లా పరిధిలోకి తీసుకొస్తూ గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేయడంలో కీలక పాత్ర పోషించిన మదనపల్లి ఎమ్మెల్యే షాజహాన్ బాషాను మదనపల్లి మెప్మా కార్యాలయంలో మెప్మా సిబ్బంది, ఆర్పీలు ఘనంగా సత్కరించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మదనపల్లి శాసనసభ్యులు షాజహాన్ భాషా ఫోటోలకు పాలాభిషేకం నిర్వహించి, ఎమ్మెల్యే షాజహాన్ బాషాను శాలువతో సత్కరించి మిఠాయిలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా మెప్మా సిబ్బంది మాట్లాడుతూ మదనపల్లి ప్రజల ఆకాంక్షల నెరవేరుస్తూ మదనపల్లి జిల్లా ఏర్పాటు చేయడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కీలక పాత్ర వహించిన ..మిగతా 2లో

పోలీసు కుటుంబాలకు ఆరోగ్య భరోసా

- పోలీస్ యూనిట్ వెల్ఫేర్ ఆసుపత్రిని ప్రారంభించిన ఎస్పీ

విశాలాంధ్ర-రాయచోటి: అన్నమయ్య జిల్లా పోలీసు సిబ్బంది, వారి కుటుంబ సభ్యుల ఆరోగ్య సంరక్షణకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ, జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్ మంగళవారం ఉదయం జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో నూతనంగా ఏర్పాటు చేసిన పోలీస్ యూనిట్ వెల్ఫేర్ ఆసుపత్రిని లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ, పోలీసు సంక్షేమమే జిల్లా పోలీసు శాఖకు ప్రథమ బాధ్యత అని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఈ యూనిట్ వెల్ఫేర్ ఆసుపత్రి కేవలం భవనం కాదు, మా సేవా యోధులకు, వారి కుటుంబ సభ్యులకు పోలీస్ శాఖ తీసుకున్న మొదటి ఆరోగ్య భరోసా అన్నారు. అన్ని రకాల ప్రాథమిక వైద్య సదుపాయాలు, అవసరమైన మందులు ఉచితంగా అందుబాటులో ఉంటాయన్నారు. తరచుగా ఒత్తిడికి గురయ్యే సిబ్బందికి భవిష్యత్తులో మానసిక ఆరోగ్య కౌన్సిలింగ్ సేవలు కూడా అందించేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు. ఈ సేవలను అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఎస్పీ కోరారు. ప్రతి మంగళవారం జనరల్ డాక్టర్ అందుబాటులో ఉండి సాధారణ వైద్య సేవలు అందిస్తారు. ప్రతి శుక్రవారం స్పెషలిస్ట్ డాక్టర్ అందుబాటులో ఉండి ప్రత్యేక చికిత్సలు అందిస్తారు. ఈ సందర్భంగా ఆసుపత్రి ఏర్పాటుకు సహకరించిన డిఎంహెచ్ఓ, రాయచోటి ఏరియా హాస్పిటల్ సూపరింటెండెంట్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ ప్రారంభోత్సవంలో అదనపు ఎస్పీ (పరిపాలన).యం.వెంకటాద్రి, రాయచోటి ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్, డి.లక్ష్మీప్రసాద్, డాక్టర్లు రామరాజు, రాధిక, అబ్దుల్ లతీఫ్, ఏఏఓ జె.త్రినాథ సత్యం గారు, పలువురు సిఐలు, ఆర్ఐలు, ఎస్ఐలు, ఆర్ఎస్ఐలు, డిపిఓ సిబ్బంది, మహిళా పోలీసులు, హోంగార్డులు, పోలీసు కుటుంబ సభ్యులు ఉన్నారు.

విద్యా ప్రథమ ప్రదాతకు నివాళి

విశాలాంధ్ర-పులివెందుల: స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠ శాలలో మంగళవారం వి ద్యా ప్రప్రథమదాతకు నివా ళులర్పించారు. స్థలదాత పా లెం దొరస్వామినాయుడు శతవర్ధంతి సందర్భంగా ఏర్పాటు చేసి న కార్యక్రమానికి ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరెడ్డి, ఉపాధ్యా య బృందం, దొరస్వామి నాయుడు మునిమనవల్లు, మనవరాళ్ళు బలరామ నాయుడు, శివశంకర్ నాయుడు, ప్రభాకర్, విజయ రాఘవ, ధర్మేంద్ర, వరుణ్ కుమార్, కిరణమై, ప్రత్యూష, సాయి, ప్రవలిక, లోకేష్, నవీస్, ప్రత్యూషలు హాజరయ్యారు. బ్రిటీష్ దొరల పాలనలో 1909వ దశకంలో పులివెందులలో ఉన్నత పాఠశాల లేని కారణమున ఇక్కడ పేద ప్రజల పిల్లలు ప్రతిభ పాటవాలు ఉన్నప్పటికీ ఉన్నత విద్యను అభ్యసించుటకు సరైన రవాణా సదుపాయం లేక ప్రయాసపడి సుదూర ప్రాంతములకు వెళ్ళి అభ్యసించడం ఆర్థికంగా భారము ఆగుట వలన చాలా మంది విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించలేక నిరాశతో నిరక్షరాస్యులుగా మిగిలిపోయారు. అలాంటి స్థితిగతులను, పరిస్థితులను దొరస్వామి నాయుడు అధ్యయనం చేసి వీరికి ఉన్నత విద్యాను ప్రసాదించవలననే దృఢ సంకల్పముతో ఒక ఉన్నత పాఠశాలను ఏర్పాటు చేయుటకు ప్రణాళికను సిద్ధం చేసుకుని ఆ ఆశయము తో కొంత స్థలమును సొంత నిధులతో కొనుగోలు చేసి 1919 అనగా బ్రిటీషు వారి పరిపాలన' కాలములో ప్రప్రథమ ఉన్నత పాఠశాలను పులివెందుల ప్రాంతము నందు ఏర్పాటు చేసి ఆ పాఠశాలకు రైతుల పాఠశాలగా నామకరణం చేస్తూ ఉపాధ్యాయులను నియమించి వారికి తన సొంత నిధులతో వేతనం అందించారు. ఆర్థిక స్తోమత లేని విద్యార్థులకు ఉచిత భోజన వసతి కల్పించి విద్యాదాతగా పులివెందుల ప్రాంత ప్రజల మన్ననలు పొందారు. గత రెండేళ్లుగా ఆయన వర్ధంతి సందర్భముగా ఉన్నత పాఠశాలలో చదివిన పేద విద్యార్థులకు ఆయన చేసిన సేవలను తరతరాల వారు జ్ఞాపకార్థం ఆయన పేరుతో ఒక ఫౌండేషన్‌ను ఏర్పాటు చేసి స్కాలర్ షిప్‌ను అందజేస్తున్నారు. మెరుగైన ఆర్థిక సహాయం పేద విద్యార్థులకు కలుగ జేయుటకు పూర్వ విద్యార్థులు లేదా ఆర్థిక స్తోమత కలిగిన వ్యక్తులు కొంత విరాళం అందించాలనుకునే దాతలు 7032942306 మొబైల్ నెంబర్‌ను సంప్రదించాల్సిందిగా కోరారు.

డ్రంక్ అండ్ డ్రైవ్ నిందితులకు జరిమానా విధించిన కోర్టు

విశాలాంధ్ర-నిమ్మనపల్లి: డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులలో పట్టుబడిన వారికి కోర్టు జరిమానా విధించినట్లు ఎస్సై తిప్పేస్వామి తెలిపారు. ఎస్సై వివరాల మేరకు... నిమ్మనపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న వారిపై నిర్వహించిన ప్రత్యేక తనిఖీలలో పట్టుబడ్డ ఐదు కేసులలోని నిందితులపై గతంలో కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు. మంగళవారం ఈ కేసులు కోర్టులో విచారణకు రాగా కోర్టులోని జడ్జి సమగ్రంగా విచారించి మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడ్డ వారికి ఒక్కొక్కరికి రూ.11,000లు జరిమానా విధించడం జరిగిందన్నారు. మద్యం సేవించి రోడ్డుపై వాహనాలు నడపడం ప్రజల ప్రాణాలకు తీవ్ర ప్రమాదమని అన్నారు. ఇటువంటి ప్రమాదకరమైన ప్రవర్తనకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, అవసరమైతే వారి డ్రైవింగ్ లైసెన్స్ ను రద్దు చేయడానికి చర్యలు తీసుకుంటామన్నారు. హెల్మెట్ ధరించాలని, వేగంగా వాహనాలను నడపవద్దని సూచించారు. రోడ్డు భద్రతా నియమాలను ప్రతి ఒక్కరు తప్పనిసరిగా పాటించాలని, సురక్షితంగా గమ్యాలకు చేరుకోవాలని హెచ్చరించారు.

రూ.2.50 లక్షల విరాళం



విశాలాంధ్ర-వేంపల్లి: వీరపునాయునిపల్లి మండలం, తంగేడుపల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న చెన్నకేశవ స్వామి ఆలయానికి పులివెందులకు చెందిన తేరా పుల్లారెడ్డి రెండు లక్షల 50వేల రూపాయలు విరాళంగా ఇచ్చారు. చెన్నకేశవ స్వామి పుల్లారెడ్డికి ఇలవేల్పు. పుల్లారెడ్డి కుమారుని పేరు కూడా చెన్నకేశవరెడ్డి. పుల్లారెడ్డి రాజ్యసభ మాజీ సభ్యులు డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి వియ్యంకుడు. ఈ కార్యక్రమంలో రామిరెడ్డి ఓబుల్ రెడ్డి, ఆవుల నారాయణరెడ్డి, ఆవుల ఓబుల్ రెడ్డి, నాగ సుబ్బారెడ్డి, బాబుల్ రెడ్డి, నాయకులు అమర్నాథ్ రెడ్డి, ఉత్తన్న, వినయ్ పాల్గొన్నారు.

ఆధ్యాత్మిక కేంద్రాలు ప్రశాంతతకు నిలయాలు: తులసిరెడ్డి



విశాలాంధ్ర-వేంపల్లి: ఆధ్యాత్మిక కేంద్రాలు ప్రశాంతతకు నిలయాలని ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త తులసిరెడ్డి అన్నారు. అనంతపురం జిల్లా నార్పల మండల కేంద్రంలో శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం ప్రాంగణంలో భాగవత సప్తాహం కార్యక్రమం జరిగింది. డాక్టర్ తులసి రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఆధునిక మానవునికి అన్నీ ఉన్నప్పటికీ అశాంతితో అలమటిస్తున్నాడని, అశాంతితో అలమటిస్తున్న ఆధునిక మానవునికి ఆధ్యాత్మిక క్షేత్రాలు, ఆధ్యాత్మిక సన్నివేశాలు, ఆధ్యాత్మిక వ్యక్తులతో సమాలోచనలు ప్రశాంతిని కలిగిస్తాయన్నారు. రామాయణం, మహాభారతం, మహాభాగవతం పురాణ ఇతిహాసాలు భారతీయ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతిరూపాలని, సమాజానికి దిక్సూచిగా పనిచేస్తున్నాయని అన్నారు. కార్యక్రమంలో శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయ ప్రధాన అర్చకులు బ్రహ్మేంద్రస్వామి, దంతలపల్లి భాగవత సమాజం ఉపాధ్యక్షులు నరేంద్ర నాయుడు, చిన్న బయ్యన్న, నారాయణప్ప, దత్తరాజ మునీంద్ర స్వామి,చిన్న సుబ్బయ్య స్వామి, శ్రీనివాస నాయుడు, చంద్రారెడ్డి, పెద్దిరెడ్డి, శివనాగిరెడ్డి, బాలకృష్ణారెడ్డి, సాకే శంకర్, బందారు వెంకటేశు, ఐచర్ రమణ, చిన్నకోట్ల నాగరాజు తదితర భాగవతులు పాల్గొన్నారు.

విద్యారంగ ఉన్నతికి ఎస్టీయు కృషి అభినందనీయం: ఎమ్మెల్సీ

విశాలాంధ్ర-పులివెందుల: విద్యారంగ ఉన్నతి, ఉపాధ్యాయ సంక్షేమానికి ఎస్టియు చేస్తున్న కృషి అభినందనీయమని ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి వ్యాఖ్యానించారు. మంగళవారం ఉదయం పులివెందులలోని ఆయన నివాసంలో ఎస్టియు కడప జిల్లా శాఖ అధ్యక్షులు సంగమేశ్వర్ రెడ్డి, పులివెందుల, వేంపల్లి రీజియన్ నాయకులు ఆయనను కలిసి డిసెంబర్ 13, 14వ తేదీలలో కడప నగరంలో నిర్వహించనున్న రాష్ట్ర కౌన్సిల్ సమావేశాలు విద్యా సదస్సు కార్యక్రమాలకు ఆయన్ను ఆహ్వానించారు. ఈ సందర్భంగా వివిధ విద్యారంగ ఉపాధ్యాయ సమస్యలను ఎమ్మెల్సీ దృష్టికి తీసుకెళ్లారు. మూల్యాంకన విధానము, ప్రశ్న పత్రాల రూపకల్పన లోపభూయిష్టంగా ఉందని రాబోయే విద్యా సంవత్సరం ఈ విధానాన్ని రద్దు చేయాలని, ఎస్ఎస్సి వంద రోజుల కార్యాచరణ ప్రణాళిక సెలవు రోజుల్లో మినహాయించేలా మంత్రి దృష్టికి తీసుకెళ్లాలని, బదిలీ చట్టం ద్వారా జూన్ నెలలో బదిలీ అయిన ఉపాధ్యాయుల్లో ఇంకా జిల్లాలో 179 మంది రిలీవ్ కాలేని అంశాన్ని మంత్రి దృష్టికి తీసుకెళ్లి వారి స్థానంలో విద్యా వాలంటీర్ల నియామకని కృషి చేయాలని కోరారు. అలాగే కడప నగరంలో డిశంబరు 14 వ తేదీన విద్యాసదస్సు నిర్వహించనున్న నేపథ్యంలో డివిజనల్ లెవెల్ క్రికెట్ పోటీలను 12 లేదా 13వ తేదీల్లో మార్పు చేసేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ స్పందిస్తూ అకడమిక్ సమస్యల పట్ల ఎస్టియు సూత్రబద్ధ పద్ధతిలో సూచనలు చేస్తుందని అభినందిస్తూ ఎస్టియు ప్రస్తావించిన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. రామగోపాల్ రెడ్డిని కలిసిన వారిలో నాయకులు బండి సుధాకర్ రెడ్డి, ఎస్ దాదా పీర్, అంగడి నాగేంద్ర, మహేశ్వర్ రెడ్డి, శివారెడ్డి, ఆలీ, మునిబాబు, జనార్దన్ రెడ్డి, ప్రతాపరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఫసల్ బీమా పథకాన్ని సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర-తొండూరు: ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన ఈ పథకం అమలు చేస్తున్న కంపెనీ పేరు జెనేరాలి సెంట్రల్ రబీలో వేసిన శనగ ,వేరుశనగ, నువ్వులు, మినుము, పెసర, జొన్న, పొద్దు తిరుగుడు, వరి పంటలకు బీమా చేసుకోవాడానికి ఈనెల 15వ తారీకు వరకు గడువు ఉన్నది కావున ఈ అవకాశాన్ని తొండూరు మండలం రైతులందరూ ఉపయోగించుకోవాలని మండల వ్యవసాయ అధికారి రాజుగారు తెలియజేశారు. తొండూరులో మంగళవారం ఈ అంశంపై ఆయన రైతులతో సమావేశమయ్యారు. ఆయన మాట్లాడుతూ బీమా మొత్తం అమౌంట్లో రైతు వాటా 1.5శాతం బీమా కంపెనీకి చెల్లించాలని చెప్పారు. భీమా అప్లికేషన్లను మీకు దగ్గరలోని కామన్ సర్వీస్ సెంటర్ నందు అప్లై చేసుకోవాలని తెలియజేశారు అదేవిధంగా బ్యాంకు నందు రుణం కలిగిన రైతులందరూ బ్యాంకులో ప్రీమియమును బ్యాంకు వారు నేరుగా కంపెనీ చెల్లిస్తారని, భీమా అప్లికేషన్ చేసుకోవడానికి మీ ఆధార్ కార్డ్, 1బి లేదా పాసు పుస్తకం, పంట నమోదు సర్టిఫికెట్, సెల్ ఫోన్, బ్యాంకు అకౌంట్ పుస్తకం తీసుకొని అప్లికేషన్ పూర్తి చేసుకోవాలన్నారు. నువ్వులు పంటకు రైతు వాటా ఎకరానికి 180 రూపాయలు, వేరుశనగ 480, పెసలు 270, మినుము 285, జొన్న 315, పొద్దు తిరుగుడు 300, శనగ 480 ఈ పంటలకు డిసెంబర్ 15 వరకు మరియు వరి 630 ఎకరాకు ఈ పంట గడువు తేదీ 31 డిసెంబర్ 2025 వరకు అప్లై చేసుకోవచ్చు అన్నారు. రైతులందరూ తప్పనిసరిగా మీరు వేసిన పంటకు పంట నమోదు సర్టిఫికెట్ తీసుకోవాలని తెలిపారు.

మదనపల్లి జిల్లా ఏర్పాటులో ఎమ్మెల్యే కృషి ప్రశంసనీయం

మొదటి పేజీ తరువాయి

ఎమ్మెల్యేకి ఘనంగా సత్కరించడం మా బాధ్యతని తెలియజేశారు. అనంతరం ఎమ్మెల్యే షాజహాన్ బాషా మాట్లాడుతూ మదనపల్లి ప్రాంత ప్రజల మనోభావాలను గౌరవిస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మదనపల్లి జిల్లాగా ప్రకటిస్తూ 110 ఏళ్ల కలలను సాకారం చేశారని ఆనందం వ్యక్తం చేశారు. రానున్న రోజుల్లో మదనపల్లి జిల్లాను అభివృద్ధి చేసుకునేందుకు ప్రతి ఒక్కరు కలిసి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఎంఎం మధుసూదన్ రెడ్డి, సిఓలు భాను ప్రకాష్, అనిత, నాగేంద్రప్రసాద్, మస్తాన్, జబీవుల్లా, తులసి, ఆర్పీలు జాఫరున్నిషా, నాగజ్యోతి, వసంత, పుష్ప, యశోద, లక్ష్మి, భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

లలితమ్మ నేత్రదానం

విశాలాంధ్ర-పులివెందుల: మండలంలోని ఎర్రబల్లి కొత్తపల్లి గ్రా మానికి చెందిన కుర్లి లలితమ్మ (72 సంవత్స రాలు) మంగళవారం నేత్రదానం చేశారు. లలితమ్మ మరణించడంతో ఆమె కుమారుడు మధుసూదన్ రెడ్డి, కోడలు లక్ష్మి తులసి, కుమార్తెలు చంద్ర కళ, లక్ష్మీదేవి, తమ్ముడు గంగిరెడ్డి, భాస్కర్ రెడ్డిలు నేత్రదానానికి అంగీకరిస్తూ జిల్లా అంధత్వ నివారణ సంస్థ, స్నేహిత అమృత హస్తం సేవాసమితి నేత్ర సేకరణ కేంద్రంకి సమాచారం ఇవ్వడంతో టెక్నీషియన్ ప్రశాంత్‌తో కలిసి మృతురాలి స్వగృ హం వెళ్లి పార్థివ దేహం నుండి కార్నియా లను సేకరించి ఎల్‌వి ప్రసాద్ నేత్రాలయా నికి పంపడం జరిగింది.

ఈ సందర్భంగా స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్య క్షులు రాజు మాట్లాడుతూ మనిషి మరణా నంతరం మట్టిలో కలిసిపోయే నేత్రాలు దానం చేయడం వలన అంధత్వం తో బాధ పడుతూ ఈ ప్రపంచాన్ని చూడలేక పోతున్న ఇద్దరు అంధులకు చూపు ఇచ్చి మరణించిన కూడా మళ్ళీ ఈ ప్రపంచాన్ని చూసే బృహత్కార్యానికి ప్రతి కుటుంబం అంగీకారం తెలిపి నేత్రదానం చేసేందుకు 9966509364కి సమాచారం ఇవ్వవలసినదిగా ఆయన కోరారు. నేత్రదానం చేసిన కుటుంబ సభ్యులకు రవీంద్రారెడ్డి, గ్రామ పెద్దలు, బంధువులు, సన్నిహితులు, సేవాసమితి బృందం కృతజ్ఞత అభినందనలు తెలిపారు.

గుండాలువంక వంతెన లేకపోవడం రవాణాకు తీవ్ర అంతరాయం

- పరిశీలించిన మండల అధ్యక్షులు చప్పిడి



విశాలాంధ్ర-సుండుపల్లె: మండల పరిధిలోని పెదినేని కాల్వ పంచాయతీ బట్రాజు గారిపల్లె నుండి మండల కేంద్రానికి రావడానికి గ్రామస్తులు విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గ్రామస్తులు తెరవడంతో మంగళవారం తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు చప్పిడి రమేష్ నాయుడు నాయకులతో కలిసి గుండాల వంకను పరిశీలించారు. వంతెన తెగిపోయి దాదాపు ఆరు సంవత్సరాల అయిందని అప్పటినుంచి ఇబ్బందులు పడుతూనే ఉన్నామని బట్ట రాజుగారిపల్లి గ్రామస్తులు వారికి తెలియజేశారు. సంబంధిత అధికారులతో మాట్లాడి వంక వంతెన నిర్మాణం చేపడతామని గ్రామస్తులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి యూసుఫ్, కో కన్వీనర్ మహేష్ వర్మ, టిడిపి నాయకులు వెంకటేష్ నాయుడు, భాష, నాగ సుబ్బయ్య, చంద్రశేఖర్ రాజు, పాపరాజు,వెంకట్రామరాజు, సిద్దయ్య, తదితరులు పాల్గొన్నారు.

స్కయ్ మార్షల్ ఆర్ట్స్ పోటీలలో బూన్ విద్యార్థి ప్రతిభ



విశాలాంధ్ర-మదనపల్లె: రాష్ట్రస్థాయి స్కయ్ మార్షల్ ఆర్ట్స్ పోటీల్లో 11 ఏళ్ల విభాగంలో మదనపల్లె పట్టణంలోని బూన్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ విద్యార్థి డి.యల్ కుశల్ సాయి సత్తా చాటాడు. నంద్యాలలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీలలో నాలుగు బంగారు పతకాలు సాధించి జాతీయస్థాయి స్కయ్ పోటీలకు ఎంపికయ్యాడు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ శంకర్, ప్రధానోపాధ్యాయురాలు రమాదేవి లు మంగళవారం మాట్లాడుతూ పాఠశాల విద్యార్థి కుశల్ సాయి స్కయ్ మార్షల్ ఆర్ట్స్ పోటీలలో నాలుగు బంగారు పతకాలు కైవసం చేసుకుని జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక కావడం గర్వకారణమన్నారు. ఈ విద్యార్థి వచ్చే ఏడాది హైదరాబాద్ నగరంలో జరిగే జాతీయస్థాయి పోటీలలో పాల్గొంటారన్నారు. ఆ పోటీలలో ప్రతిభ కనబరిచిన కుశల్ సాయి పాఠశాల, మదనపల్లి పట్టణ కీర్తి ప్రతిష్టలు పెంచాలని ఆకాంక్షించారు. తమ పాఠశాలలోని విద్యార్థులకు నాణ్యమైన విద్యా బోధనతో పాటు క్రీడలలో ప్రత్యేక శిక్షణ ఇస్తున్నామన్నారు. జాతీయ స్కయ్ మార్షల్ ఆర్ట్స్ పోటీలకు ఎంపికైన కుశల్ సాయికి పాఠశాల ఉపాధ్యాయులు, తోటి విద్యార్థులు శుభాకాంక్షలు తెలిపారు.

పేకాటరాయుళ్లు అరెస్ట్

విశాలాంధ్ర-నిమ్మనపల్లె: మండలంలో పేకాట స్థావరంపై దాడులు నిర్వహించి ఆరుగురుని అరెస్టు చేసి కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తిప్పేస్వామి తెలిపారు. పోలీసుల వివరాల మేంకు.. మంగళవారం రెడ్డివారిపల్లి గ్రామంలోని పెట్టావాండ్లపల్లె నందు కొంత మంది వ్య క్తులు కలిసి పేక ముక్కలతో జూదం ఆడుతూ ఉండగా సమాచారం అందుకున్న ఎస్ఐ తిప్పే స్వామి తన సిబ్బందితో కలిసి దాడులు నిర్వహిం చారన్నారు. పేకాట ఆడుతున్న ఆరుగురిని అదు పులోకి తీసుకొని వారి వద్ద నుంచి రూ.3750 లు నగదును, మూడు మొబైల్ ఫోన్లను, పేక ముక్కలను స్వాధీనం చేసుకొని, వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

రైతాంగ సమస్యలపై 10న రాష్ట్ర వ్యాప్త ఆందోళన

విశాలాంధ్ర-చింతకొమ్మదిన్నె: రాష్ట్ర వ్యాప్తంగా రైతాంగం ఎదురుకుంటున్న సమస్యలు పరిష్కారం చేయాలని, రైతుల పట్ల కూటమి ప్రభుత్వ వైఖరికి నిరసనగా సిపిఐ చేపట్టిన రాష్ట్ర వ్యాప్త ఆందోళన లో భాగంగా జిల్లాలో అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో ఆందోళన చేయాలని మంగళవారం కడపలోని స్థానిక సిపిఐ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర పిలుపునిచ్చారు. వారు మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ లో 50 లక్షల మెట్రిక్ టన్నులు ధాన్యం కొనుగోలు చేస్తామని, అందుకు గాను 6కొట్ల 70లక్షల గోనె సంచులు అందుబాటులో ఉంచుతామని చెప్పి ఆచరణలో రాష్ట్రప్రభుత్వం తీవ్రమైన నిర్లక్ష్యం చేస్తుందని, కనీసం గోనె సంచులను రైతాంగానికి అందించడంలో విఫలమైందని తేమ శాతం పేరుతోనూ,ధాన్యం రంగు మారిందని,

తాలు, తప్పులు ఉన్నాయని ధాన్యం కొనుగోలు చేయకుండా అనేక కొర్రీలు పెడుతున్నారని ధ్వజమెత్తారు. తుఫాను ప్రభావంతో పంటలు దెబ్బతింటాయని తీవ్ర ఆందోళన చెందుతున్నారని, కనీసం పంటను ఆరబెట్టుకోవడానికి, తడవకుండా కాపాడుకోవడానికి పట్టాలు కూడా ఇవ్వకపోవడం బాధాకరమన్నారు. కొనుగోలు నిబంధనలు సడలించి ప్రతి ధాన్యపు గింజను కొనుగోలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆ మేరకు నేడు ఒక పత్రిక ప్రకటన విడుదల చేశారు.

న్యూస్ రీల్

ప్రసాద్ రెడ్డికి అభినందనలు

విశాలాంధ్ర-అట్లూరు: ఏపీ ఇండస్ట్రియల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డైరెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన వద్దిబోయిన ప్రసాద్ రెడ్డిని టిడిపి మండల మాజీ అధ్యక్షులు బోవిల్ల అమర్నాథ్ రెడ్డి, మాజీ ఎన్జీవో సంఘం అధ్యక్షులు పొన్నపోలు సాంబశివారెడ్డి, మంగళవారం బద్వేల్ పట్టణం వారి నివాస గృహంలోని ఆయన ఛాంబర్‌లో కలిసి శుభాకాంక్షలు, అభినందనలు తెలిపారు. అనంతరం వారిని శాలువా, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. టిడిపి పట్టణ అధ్యక్షులు వెంగల్ రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

మొక్కల పెంపకం అందరి బాధ్యత

విశాలాంధ్ర-పెద్దమండెం: మండలంలోని ఎన్వోపల్లిలో మంగళవారం ఎన్ఎస్ఎస్. ప్రత్యేక క్యాంప్ భాగంగా అరవ రోజు ఎంపీపీ పాఠశాల క్యాంపస్‌లో రోడ్డుకు ఇరువైపుల చెట్లు నాటడం జరిగింది, పాఠశాల నుండి ఎన్ఓ పల్లె ఊరి చివరి వరకు రోడ్డుకు ఇరు వైపుల కంప చెట్లు చెత్త చెదారం కలుపు మొక్కలు తొలగించి, పరిశుభ్రం చేయడం జరిగింది. ఎన్ఎస్ఎస్ పీఓ వేంకట నరసయ్య, ఎఫ్ఈఎస్ డీపీఓ అల్లబాకాష్, రేష్మా, సీఆర్‌పీ నవీన్, అధ్యాపకులు ముస్తఫా, వినాయకరెడ్డి, వాలంటీర్లు పాల్గొన్నారు.

లింగ వివక్ష వ్యతిరేక అవగాహన

విశాలాంధ్ర-వేముల: లింగ వివక్ష వ్యతిరేక అవగాహన కార్యక్రమాన్ని వేముల కొత్తపల్లె గ్రామంలో డ్వాక్రా మహిళలతో వెలుగు అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ ఆంజనేయులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశ వ్యాప్తంగా లింగ అసమానతల పైన లింగ వివక్షత పైన వ్యతిరేక అవగాహన కార్యక్రమాలు ప్రతి గ్రామంలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.బాల బాలికల పెంపకం లోను చదువు విషయంలోనూ తల్లిదండ్రులు వివక్ష చూపరాదని ఉపాధి విద్య ఉద్యోగ అవకాశాలలో ఇద్దరు సమానమేనని తల్లిదండ్రులు భావించి పిల్లలను పోషించాలని కోరారు.గ్రామాలలో బాల్యవివాహాలు బాల కార్మిక వ్యవస్థ బాలికల హింస గృహహింస మహిళల పై వివక్ష చూపడం చట్టరీత్యా నేరమని తెలిపారు.సమాన పనికి సమాన వేతనం చట్టం ముందు ఇద్దరు సమానమే విద్య ఉద్యోగ ఉపాధి అవకాశాలలో మహిళల భాగస్వామ్యం ప్రోత్సహించడం ద్వారా దేశం అభివృద్ధి వైపు అడుగులు వేస్తుందని మహిళా సంఘాలు చైతన్యం కలిగి ఉండి అభివృద్ధివైపు అడుగులు వేయాలని కోరారు.ఒకరికి ఒకరు జట్టుగా ఐకమత్యంగా మహిళల పట్ల జరిగే వివక్షతను సామూహిక శక్తితో ఎదుర్కొని గౌరవప్రదమైన జీవనం కొనసాగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ కోఆర్డినేటర్ నాగేశ్వరి గ్రామ సమాఖ్య అసిస్టెంట్లు గంగాభవాని లత గ్రామ సమాఖ్య అధ్యక్షురాలు లక్ష్మీదేవి డ్వాక్రా మహిళలు డ్వాక్రా సంఘా లీడర్లు తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తల సమస్యల పరిష్కారానికి కృషి

విశాలాంధ్ర-రాయచోటి రూరల్: పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ప్రజల సమస్యలు, అభ్యర్థనలు, వినతులు స్వయంగా విని తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు అందుబాటులో ఉండి, సమస్యల పరిష్కారం కోసం కృషి చేయడం తమ ప్రధాన లక్ష్యమని మంత్రి తెలిపారు. మంత్రిని పలువురు కలిసి తమ సమస్యలను

వివరించగా, వాటిని పరిష్కరించేందుకు మంత్రి హామీ ఇచ్చారు. పలువురు అధికారులు నాయకులు దుశాలవ, పుష్పగుచ్చమ్మలతో మంత్రిని ఘనంగా సన్మానించారు.

రిమ్స్ వైద్య విద్యార్థులు 3వ స్థానం..

విశాలాంధ్ర-కడప: జిఎంసి రిమ్స్ కడప వైద్య విద్యార్థులు 27వ ఇంటర్ కాలేజ్ గేమ్స్‌లో పాల్గొని వాలీబాల్ విభాగంలో మూడో స్థానం సాధించారు. ఈ పోటీలు జీఎస్ఎల్ రాజమండ్రిలో నిర్వహించబడ్డాయి.ప్రిన్సిపాల్ డా.టి.జమున, వైస్ ప్రిన్సిపాల్ డా.నాగశ్రీలత, డా.కళ్యాణి, అలాగే స్పోర్ట్స్ కమిటీ సభ్యులు డా. వై.శ్రీనివాసులు, డా.ఎం. సహీబ్, డా. ఈశ్వర్ చందర్, డా.దినేష్, డా.ఎస్.వి. సుబ్బారావు వీరిని అభినందించారు.డా. మనోజ్ కుమార్ (ఇన్‌చార్జ్ ఫిజికల్ డైరెక్టర్) మార్గదర్శకత్వంలో

విద్యార్థులు మంచి ప్రదర్శన ఇచ్చినందుకు వారికి శుభాకాంక్షలు తెలిపారు. త్వరలో కళాశాలలో క్రీడా సౌకర్యాలను మరింత అభివృద్ధి చేస్తామని ప్రిన్సిపాల్ డాక్టర్ జమున హామీ ఇచ్చారు.

చేతి వృత్తుల పరిరక్షణ, సామాజిక భద్రత

విశాలాంధ్ర-బద్వేలు: సంక్షేమమే లక్ష్యంగా చేతి వృత్తి దారులందరూ ఐక్యంగా ఉద్యమాలకు సిద్ధం కావాలని చేతి వృత్తి దారుల సమాఖ్య ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రామాంజనేయులు పిలుపునిచ్చారు. బద్వేల్ పట్టణంలో చేతి వృత్తి దారుల సమాఖ్య జిల్లా సహాయ కార్యదర్శి భాగ్యలక్ష్మి అధ్యక్షతన మంగళవారం జరిగిన సమాఖ్య కడప జిల్లా విస్తృత సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరైన చేతి దారుల సమాఖ్య ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామాంజనేయులు మాట్లాడుతూ తరతరాలుగా ఎంతో వృత్తిని పుణ్యంతో సమాజానికి సేవలందిస్తున్న చేతి వృత్తి దారులు నేడు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ఆర్థిక పారిశ్రామిక విధానాల వల్ల సాంప్రదాయ చేతి వృత్తి దారులు చేస్తున్న ఉత్పత్తులకు మార్కెట్లో గిరాకీ లేక చేతి వృత్తిదారులు దుర్భరమైన జీవితాలను గడుపుతున్నారు. సిపిఐ ఏరియా

కార్యదర్శి పిడుగు మస్తాన్, క్షవర వృత్తిదారుల సంఘం నాయకుడు కోడూరు కేశవ గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం జిల్లా కన్వీనర్ వెంకటరాముడు, రజక వృత్తారుల సంఘం నాయకుడు పొంగూరు నాగరాజు, వంశరాజు వృత్తిదారుల సంఘం నాయకుడు శివ ప్రసాద్, పూసల వృత్తుదారుల సంఘం నాయకుడు వెంకటేష్ చేనేత వృత్తి సంఘం నాయకుడు సంజీవ రాయుడు, వడ్డెర వృత్తిదారుల సంఘం నాయకుడు సీనయ్య వివిధ వృత్తి దారులు నాయకులు సుబ్బరాయుడు, ఎల్లయ్య కొండయ్య రంగాచారి లక్ష్మి కృష్ణవేణి బాలయ్య రవి రాధాకృష్ణ రామయ్య పాల్గొన్నారు.

ఎమ్మెల్యే చొరవతో ఎట్టకేలకు దుకాణదారులకు ఏర్పాట్లు

విశాలాంధ్ర-బ్రహ్మంగారిమఠం: బ్రహ్మంగారిమఠంలో అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా బ్రహ్మం స్వామి పురవీధుల రథం వైపున ఉన్న దుకాణాలను తొలగించి దాదాపు ఏడు నెలల కాలం అయ్యింది.దుకాణారులు

ఎన్నోసార్లు స్థానిక ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ కు మొర పెట్టుకోగా,ఆయన ఆదేశాలతో మేనేజర్ ఈశ్వరాచారి ద్వారా మంగళవారం దుకాణాదారులకు రూములకు స్థలాలను కేటాయించి ముగ్గు వేయడం జరిగింది. దీంతో ఎన్నో నెలలుగా పెద్ద సమస్యగా ముడిపడి ఉన్న దుకాణదారుల సమస్య ఒక కొలిక్కి రావడంతో పెద్ద గండం గడచినట్లయింది. కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు చెన్నుపల్లి సుబ్బారెడ్డి, సోమిరెడ్డి పల్లె సహకార పరపతి సంఘం చైర్మన్ యల్లటూరి సాంబశివారెడ్డి, పూజ శివ యాదవ్, షాపులు యాజమాన్యాలు గ్రామ పెద్దలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

విజయవంతమైన జాతీయ వెబినార్

విశాలాంధ్ర-చింతకొమ్మదిన్నె: ప్రభుత్వ పురుషుల కళాశాల (స్వయంప్రతిపతి), కడపలో వాణిజ్య శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో, ఇండియా మ్యూచువల్ ఫండ్స్ సంఘం (ఏఎంఎఫ్ఐ) సహకారంతో "ఫైనాన్షియల్ ఎడ్యుకేషన్ ఏ లైఫ్ స్కిల్ అండర్ ఎన్ఈపి 2020" అనే అంశంపై ఒకరోజు జాతీయ వెబినార్ విజయవంతంగా నిర్వహించారు. వెబినార్‌కు కళాశాల ప్రిన్సిపల్ డా.జి.రవీంద్రనాథ్ అధ్యక్షత వహించగా, వైస్ ప్రిన్సిపల్ డా.ఎం. రమేష్ సహాధ్యక్షులుగా ఉన్నారు. ఈ సదర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ ఈ వేబినార్ విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. నేటి ప్రపంచంలో ఆర్థిక జ్ఞానం ఒక అత్యంత ముఖ్యమైన జీవన నైపుణ్యంగా మారిందన్నారు. విద్యార్థులు చదువుతో పాటు స్మార్ట్ ఫైనాన్షియల్ నిర్ణయాలు తీసుకునే సామర్థ్యాన్ని పెంపొందించుకోవాలన్నారు. రిసోర్స్ పర్సన్‌గా ఏఎంఎఫ్ఐ, ముంబై నుండి సీనియర్ కన్సల్టెంట్, మాజీ జీఎం (స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా) అయిన వీరబ్రహ్మ రావు విశిష్టమైన ఉపన్యాసాన్ని అందించారు. విద్యార్థులు, అధ్యాపకులు ఆర్థిక విద్య ప్రాధాన్యం, మ్యూచువల్ ఫండ్స్ వినియోగం, ఆర్థిక నిర్ణయాలలో జాగ్రత్తలు వంటి అంశాలపై విలువైన జ్ఞానాన్ని పొందారు.వేబినార్ కన్వీనర్ డా.ఎ.నాగరాజు, ఐక్యూఎస్సీ కోఆర్డినేటర్ డాక్టర్ సురేష్ బాబు, అధ్యాపకులు డాక్టర్ మధుసూదన, డాక్టర్ నీలయ్య, డాక్టర్ కృష్ణవేణి, రెడ్డి భాష, శివరాం, రాజశేఖర్ రెడ్డి, విద్యార్థులు ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులు వెబినార్‌లో పాల్గొన్నారు.

స్మశాన వాటిక అభివృద్ధి పనుల పరిశీలన

విశాలాంధ్ర-చెన్నూరు: మండలంలోని కొండపేట గ్రామంలో జరుగుతున్న స్మశాన వాటిక అభివృద్ధి పనులను మంగళవారం కొండపేట సర్పంచ్ తుంగ చంద్ర యాదవ్, మానవతా సేవా సంస్థ గౌరవాధ్యక్షులు జివిఎన్ భాస్కర్ రెడ్డిలు పరిశీలించారు. వారు మాట్లాడుతూ అంత్యక్రియలు, దహన సంస్కారాలు చేసుకునేందుకు వీలుగా స్మశాన వాటికలు అభివృద్ధి పరచుకోవడం సంతోషదాయకమన్నారు. ఇందులో భాగంగా కర్మకాండల సందర్భంలో మహిళలకు వితంతు కార్యక్రమాలకు అనువుగా ఉండేందుకు వంతెన కింది భాగంలో నిర్మాణ పనులు చేపట్టేందుకు మంగళవారం

పరిశీలించడం జరిగిందన్నారు. త్వరలోనే పనులు పూర్తి అయ్యే విధంగా చర్య లు చేపట్టి కర్మ కాండల సమయంలో మహిళలకు వితంతు కార్యక్రమాలకు ఇబ్బందులు కలగకుండా స్మశాన వాటిక అభివృద్ధి పనులు పూర్తి చేయడం జరుగుతుందన్నారు. వీరి వెంట ఓల కొండయ్య గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

దోమలు పుట్టకుండా చర్యలు తీసుకోవాలి

- జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి

విశాలాంధ్ర-వేముల: మండలంలోని వేముల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జరుగుతున్న ఆశా మీటింగును జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఖాజా మౌనిద్దీన్ ఆకస్మికంగా తనిఖీ చేసి ఆశా కార్యకర్తలకు తగు

సూచనలు చేయడమైనది. జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఖాజా మౌనిద్దీన్ మాట్లాడుతూ వర్షాలు పడుతున్నయి కాబట్టి ప్రజలు నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలి అని, తోట్లు, నీటి డ్రమ్ములు, నీరు నిల్వ ఉంచుకొనే ఇతర పాత్రలపైన మూతలు ఉంచాలి అని, ఒక దోమ ఒక్కసారికి వంద నుండి రెండు మూడు వందల వరకు గుడ్లు పెట్టును కావున దోమను లార్వా దశలోనే అంతం చెయ్యాలి అని. దోమ గుడ్లు సాధారణంగా నీటి ఉపరితలంపై పెడతాయి. దోమ యొక్క జీవన చక్రం నాలుగు దశల్లో జరుగుతుంది.గుడ్డు దశ, లార్వా దశ, ప్యూపా దశ, తర్వాత పెద్ద దోమగా మారుతుంది.పెద్ద దోమ దశ నీటినుంచి బయటకు వచ్చి ఎగరడం మొదలు పెడుతుంది. దోమల ద్వారా వచ్చే ప్రధాన వ్యాధులు, ఏడిస్ దోమ ద్వారా డెంగ్యూ, చికున్‌గున్యా, అనోఫిలిస్ దోమ ద్వారా మలేరియా, క్యులెక్స్ దోమ ద్వారా ఫైలేరియాసిస్, జపనీస్ ఎన్‌సెఫలైటిస్ మొదలగు వ్యాదులు వస్తాయి అని డాక్టర్ ఖాజా మౌనిద్దీన్ అన్నారు. వైద్యాధికారి డాక్టర్ శరణ్య, డాక్టర్ ఆఫ్రిన్, సబ్ యూనిట్ అధికారి సిద్ధయ్య, సిహెచ్ఓ అరుణకుమారి, సీనియర్ అసిస్టెంట్ నరేష్, హెల్త్ ఎడ్యుకేటర్ ఉషారాణి, సూపర్ వైజర్ విజయలక్ష్మి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

బ్రహ్మంగారి గోవింద మాంబా కళ్యాణ మహోత్సవం

విశాలాంధ్ర-బ్రహ్మంగారిమఠం: ప్రముఖ పుణ్యక్షేత్రమైన వీరబ్రహ్మేంద్ర స్వాములవారి ఆలయంలో అంగరంగ వైభవంగా శ్రీ వీం బ్రహ్మేంద్ర స్వాముల వారి, మాత గోవింద మాంబా సమేత కళ్యాణ మహోత్సవము ఆలయ వేద పండితుల మధ్య అలయ వేద పండితుల మధ్య దేవదాయ శాఖ రాష్ట్ర కమిషనర్ మొత్తం రామచంద్ర మోహన్ ఆదేశాలతో బ్రహ్మంగారి ఆలయం మేనేజర్ ఈశ్వరయ్య ఆచారి ఆధ్వర్యంలో కల్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా భక్తుల మధ్య నిర్వహించారు. కళ్యాణని మహోత్సవము, దాతలు స్వాములవారికి పట్టు వస్త్రాలు సమర్పించి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ వాసవి కన్యక ఆలయ మాజీ అధ్యక్షులు బన్నూరు కృష్ణమూర్తి ఆలయ వేద పండితులు ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నాటక కళా మండలి సంగీత పాటల పోటీ

విశాలాంధ్ర-రాయచోటి రూరల్: ఘంటసాల జన్మదిన సందర్భంగా శ్రీలక్ష్మి వేంకటేశ్వర నాటక కళా మండలి సంగీత పాటల పోటీలు 4వ తేదీన రాయచోటి పట్టణంలోని శ్రీ సాయిబాబా గుడి యందు ఉదయం 9గంటలకు ప్రారం భిస్తారని సంస్థ నిర్వాహకులు ఎస్.వి.భాస్కర్ రెడ్డి మంగళ వారం ఒక ప్రకటనలో పేర్కొన్నా రు.ఈ పాటల పోటీల లో గెలు పొందిన వారికి మొదటి బహుమతి రూ.3000/- ద్వితీయ బహుమతి రూ.2000/-తృతీయ బహుమతి 1000/-లు ప్రధానం చేస్తామ న్నారు. పోటీలలో పాల్గొనేవారు రూ.100/- ఎంట్రీ ఫీజు చ ల్లించి పేరు నమోదు చేసుకోవాలని ఆయన కోరారు. ఈ పోటీలలో పాల్గొన్నవారికి భోజనవసతి కల్పిస్తున్నామని ఈ పోటీలలో స్త్రీ ,పురుషులు, ఎవరైనా పాల్గొనవచ్చును ఘంటసాల పాటలతో పాటు నచ్చిన పాటలు ఏవైనా పాడవచ్చు అని అన్నారు. పూర్తి వివరాల కోసం 9441684125 సెల్ నెంబర్ కు ఫోన్ చేసి తెలుసు కోవచ్చు. మా చిరునామా ఎస్వీ భాస్కర్ రెడ్డి, షిర్డీసాయి గుడి, సజీవనగర్ కాలనీ అన్నమయ్య జిల్లా.

మెగా పేరెంట్స్ మీటింగ్‌ను జయప్రదం చెయ్యండి

విశాలాంధ్ర-గాలివీడు: రాష్ట్ర ప్రభుత్వం 5న ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలల్లో నిర్వహించ తలపెట్టిన మెగా పేరెంట్స్ మీటింగ్‌ను జయప్రదం చెయ్యాలని మండల విద్యాధికారులు పిల్లి నాగరాజు, శ్రీనువాసులు పిలుపునిచ్చారు. మంగళవారం మండల ప్రజాపరిషత్ కార్యాలయం సభాభావనంలో ప్రధానోపాధ్యాలు, ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ మెగా పేరెంట్-టీచర్ మీట్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థుల పురోగతితో పాటు, విద్యా ప్రమాణాలు, సమస్యలపై చర్చించేందుకు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో పాటు ప్రజాప్రతినిధులు, పూర్వ విద్యార్థులు, దాతలు పాల్గొనాలన్నారు.

అల్ షిఫా పునరావాస కేంద్రం ఏర్పాటుకు 25 ఏళ్ల

- అల్ షిఫా వ్యవస్థాపకులు మహమ్మద్ రఫీ

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్: అల్ షిఫా పునరావాస కేంద్రం ఏర్పాటు చేసి 25 సంవత్సరాలు మానసిక దివ్యాంగులకు చేయూతను అందించామని అల్ షిఫా మానసిక వికలాంగుల పునరావాస కేంద్ర వ్యవస్థాపకులు, సామాజికవేత్త యస్ మహమ్మద్ రఫీ తెలిపారు. మానసిక దివ్యాంగులలో మార్పు రావాలంటే వారికి కావాల్సింది జాలి, దయా కరుణ కాదని చేయూతనివ్వాలని తెలిపారు. పునరావా కేంద్రం ఏర్పాటు చేసి 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. మానసిక దివ్యాంగులకు చేయూతనిస్తే వారు వికలాంగులకు ఏ విధంగా తక్కువ కారని చెప్పారు. చైతన్యవంతులను చేయడానికి ఆటల పోటీలు న్విహిస్తున్నామని తెలిపారు. ప్రత్యేక ఒలంపిక్‌లో పాల్గొనేలా చేసి కేవలం జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిల్లో లో కాకుండా అంతర్జాతీయ స్థాయి పోటీలకు తీసుకుని వెళ్లామని పేర్కొన్నారు. అల్ షిఫా మానసిక పునరావాస కేంద్రాన్ని 2000 సంవత్సరంలో ప్రారంభించామని తెలిపారు. నిస్వార్థంతో మానసిక దివ్యాంగులకు సేవ చేస్తున్నామని చెప్పారు. మానసిక దివ్యాంగ పిల్లలకు పెన్షన్ మాత్రమే ఇస్తున్నారని పేర్కొన్నారు. ఇంట్లో ఇద్దరు మానసిక దివ్యాంగ పిల్లలు ఉంటే ఒకరికి మాత్రమే పెన్షన్ ఇస్తున్నారని, ఇద్దరికి ఇవ్వాల్సిన అవసరం ఉందని తెలిపారు. తల్లిదండ్రుల్లో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని కోరారు. పదవీ విరమణ చేసిన ఉద్యోగుల పిల్లలకు, ప్రైవేట్ రంగ సంస్థల్లో, అవుట్ సోర్సింగ్, కాంట్రాక్ట్ బేసిక్లో పనిచేస్తున్న వ్యక్తుల మానసిక దివ్యాంగ పిల్లలకు పెన్షన్ ఇవ్వడం లేదని పేర్కొన్నారు.. ఐక్యూ 10శాతం కంటే తక్కువ ఉన్న పిల్లలకు రూ.10వేలు పెన్షన్ ఇవ్వాలని కోరారు. సొంత గృహాలను కట్టించి ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ఉచిత యూనిఫాం. పుస్తకాలు. బ్యాగులు, షూ ఇస్తున్నారని, వీరికి ఇవ్వాలని తెలిపారు. జిల్లాలో ప్రభుత్వ ఆధీనంలో ఒక పునరావాల కేంద్రాన్ని మానసిక దివ్యాంగులకు ఏర్పాటు చేయాలని కోరారు. తమ పునరావాస కేంద్రంలో శిక్షణ తీసుకున్న బాల, బాలికలు, వివిధ మండలాలలో పనులను చేసుకుంటూ ఇతరులకు ఆదర్శంగా నిలబడుతున్నారని పేర్కొన్నారు. 2016 ఏడాది చట్టాన్ని అనుసరిస్తూ కడపలో ఉన్న సహాయ సంచాలకులు వికలాంగుల శాఖ వారు బ్యాక్ లాగ్ పోస్టులను ఇచ్చినప్పుడు వాటిలో 4 పోస్టులు మానసిక దివ్యాంగులకు ఇచ్చారని తెలిపారు. అందులో ఒక పిల్లవాడు తమ పునరావాస కేంద్రానికి చెందిన వ్యక్తని చెప్పారు. ఈ నెల 3వ తేదీ అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం సందర్భంగా కార్యక్రమాలను నిర్వహిస్తామని పేర్కొన్నారు.

మిస్టర్ ఆంధ్ర బాడీ బిల్డింగ్ కాంపిటీషన్‌కి అందరూ రావాలి

విశాలాంధ్ర-కడప: ఈ నెల డిసెంబర్ 21వ తేదీ వలస, విశాఖపట్నంలో మిస్టర్ ఆంధ్ర బాడీ బిల్డింగ్ కాంపిటేషన్ (ప్రో ప్రవీణ్) ఆధ్వర్యంలో న్యూఆంధ్ర బాడీ బిల్డింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరుగుతుంది. కడప జిల్లా బాడీ బిల్డింగ్ అసోసియేషన్ ఖూన్ కా రిష్తా ఆఫీసులో కడప జిల్లా బాడీ బిల్డింగ్ అసోసియేషన్ ప్రెసిడెంట్ తారీఖ్ అలీ, సెక్రెటరీ అన్సర్ అలీ ఆధ్వర్యంలో మీటింగ్ నిర్వహించడం జరిగింది. 21వ తేదీ మిస్టర్ ఆంధ్ర బాడీ బిల్డింగ్ కాంపిటీషన్ కు ప్రతి ఒక్కరు రావాలని అసోసియేషన్ అందరికీ తెలియజేసారు. ఈ మీటింగ్‌లో స్టేట్ బాడీ బిల్డింగ్ అసోసియేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ న్యామతుల్లా, ట్రెజరర్ ఇంతియాజ్ ఖాన్,ఫిరోజ్ ఖాన్, రాజా, ఏజాస్ ఖాన్, మోయిన్, ముక్తియర్ ఉమర్, సలీం, ఆరిఫ్ తదితరులు పాల్గొన్నారు.

పిలుగుంట్ర రాళ్ల గుట్ట ఆక్రమణ

విశాలాంధ్ర-గాలివీడు: గరుగుపల్లి గ్రామ పరిధిలోని పిలుగుంట్ర రాళ్ల గుట్ట వద్ద ప్రభుత్వ భూమిని కొందరు బడాబాబులు ఆక్రమించే ప్రయత్నం చేస్తున్నారని స్థానిక రైతులు ఆరోపించారు. మంగళవారం రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ నిరసన తెలిపారు. వారు మాట్లాడుతూ సర్వే నంబర్ 696లో 3.80ఎకరాలు, సర్వే నంబర్ 697లో 5.44 ఎకరాల ప్రభుత్వ భూమిని దశాబ్దాలుగా పశువుల మేత కోసం వినియోగించుకుంటూ అక్కడే పశువులతో ఆవాసం ఏర్పరుచుకుని జీవనం సాగిస్తున్నామని రైతులు వెల్లడించారు. అయితే ఇటీవల కొందరు ఆర్థిక, అంగబలం కలిగిన ఆక్రమణదారులు ఆ భూమిపై కన్నేశారని, అదే అవకాశంగా భావిం చిన ఆక్రమణదారులు స్థలాన్ని చదును చేస్తూ తమ ఆధీనంలోకి తీసుకునేందుకు ప్రయత్నించారని రైతులు పేర్కొన్నారు.ఈ పరిస్థితిపై తీవ్రమైన ఆగ్రహం వ్యక్తం చేసిన స్థానిక రైతులు ఆక్రమణను వెంటనే అడ్డుకోవాలంటూ సంబంధిత అధికారులకు విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ భూములను కాపాడేందుకు అధికార యంత్రాంగం తక్షణమే చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

అన్నమయ్య కాలిబాటన తిరుమల వెళ్ళే భక్తులకు అనుమతి లేదు

విశాలాంధ్ర-రైల్వేకోడూరు: మండలంలోని కుక్కలదొడ్డి పంచాయతీలోని కడప రేణిగుంట జాతీయ రహదారి నుండి అటవీ ప్రాంతంలో నుంచి అన్నమయ్య నడియాడిన కాలిబాటన తిరుమలకు వెళ్ళే భక్తులకు అనుమతి లేదని మంగళవారం అన్నమయ్య జిల్లా ఫారెస్ట్ అధికారి ఆర్ జగన్నాథ్ సింగ్ పాత్రికేయులకు తెలిపారు. ఆయన మాట్లాడుతూ అన్నమయ్య కాలిబాటలోని అటవీ ప్రాంతంలో పిల్ల ఏనుగులు, పెద్ద పెద్ద ఏనుగులు గుంపులు గుంపులుగా సంచరించి తిరుగుతున్నాయన్నారు. ప్రాణపాయం జరుగుతుందనే ఉద్దేశ్యంతో కాలిబాటన అనుమతి లేదన్నారు. గతంలో ఏనుగుల దాడిలో ముగ్గురు తిరుమల భక్తులు మృతి చెందారని గుర్తు చేశారు. మానవుల భద్రత, వన్య ప్రాణుల సంరక్షణ రెండు కీలక అంశాలను పరిగణనలోకి తీసుకోవాలన్నారు. అన్నమయ్య కాలిబాటన అనుమతి లేదని చెప్పినా పాటించకుండా వెళ్లడం చట్టరీత్యా నేరం అవుతుంద న్నారు. ఏనుగులు సంచరించే ప్రాంతాల్లో ప్ర జలను అప్రమత్తం చేస్తున్నామన్నారు. అన్నమ య్య కాలిబాటన వెళ్లు భక్తులు అటవీశాఖ అధికారులకు సహకరించాలని కోరారు. కడప రేణిగుంట జాతీయ రహదారి గుండా తిరుమల వెళ్లడం భక్తులకు శ్రేయస్కరం అన్నారు.

దళిత, గిరిజన కాలనీ వాసులకు శ్మశానం కల్పించాలి: సిపిఐ

విశాలాంధ్ర-రైల్వేకోడూరు: మండలంలోని దళిత గిరిజన కాలనీ వాసులకు శ్మశాన సౌకర్యం కల్పించి వాటికి ప్రధాన రహదారి సౌకర్యం కల్పించాలని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి జ్యోతి చిన్నయ్య తహశీల్దార్ కోనేటి అమర్‌నాథ్ దృష్టికి తీసుకుపోయారు. మంగళవారం శెట్టిగుంట గ్రామ పంచాయతీ పరిధిలోని యానాదిపల్లి అరుంధతీవాడ ప్రాంతంలో పర్యటించారు.స్థానికులు అనేక సమస్యలను చిన్నయ్య దృష్టికి తెచ్చారు. ఇంటి స్థలాలు లేని వారికి ఇంటి స్థలాలు మంజూరు చేయాలని తహశీల్దార్‌ను కోరారు. దళిత, గిరిజన భూములను ఆక్రమించిన కబ్జాదారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. స్పందించి తహశీల్దార్ ఇంటి స్థలాలు లేని వారు దరఖాస్తు చేసుకుంటే ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ అరవ శ్రీధర్ దృష్టికి తీసుకుపోయి చర్చించి సమావేశం ఏర్పాటు చేసి నిర్ణయం తీసుకుని పేదలకు న్యాయం చేస్తామని తహశీల్దార్ హామీ ఇచ్చారు. జోరుగా వర్షం కురిపిస్తున్నా తహశీల్దార్ సిపిఐ నాయకులతో కలసి దళిత, గిరిజన కాలనీలలో పర్యటించారు. దిత్వా తుఫాన్ నేపథ్యంలో తహశీల్దార్, ఆర్ఐ లక్ష్మీదేవి మండలంలో పర్యటిస్తూ స్థానిక ప్రజలను అప్రమత్తం చేశారు.

పోరెడ్డి రమణారెడ్డి నియామకం

విశాలాంధ్ర-పెద్దమండెం: మండలంలోని శివపురం పంచాయతీ పోరిడి వారి పల్లిలో ఉండే పోరెడ్డి రమణారెడ్డి కమ్యూనిస్టు పార్టీ జిల్లా కన్వీనర్ గా ఎన్నికైన సందర్భంగా ఆయనకు గ్రామ ప్రజలు శుభాకాంక్షలు తెలిపారు. కమ్యూనిస్టు మార్క్సిస్టు పార్టీ అన్నమయ్య జిల్లా నూతన కమిటీ ఎన్నిక చేయడం జరిగిందని రాష్ట్ర కన్వీనర్ జి. రమణయ్య ప్రకటించారు. మంగళ వారం స్థానిక అనప గుట్ట నందు కమ్యూనిస్టు మార్క్సిస్టు పార్టీ సమావేశం రమణా రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర కన్వీనర్ జి. రమణయ్య అన్నమయ్య జిల్లా కన్వీనర్ గా పోరెడ్డి రమణా రెడ్డిని, కొ కన్వీనర్ గా హరిని నియమించడం జరిగిందని స్పష్టం చేశారు. అనంతరం వారి నుండి పార్టీ ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర కన్వీనర్ జి. రమణయ్య మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లో కేంద్ర ప్రభుత్వం విభజన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాయల సీమ కు ప్రత్యేక ప్యాకేజి వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. సీమ అభివృద్ధి కోసం కడప లో స్టీల్ ప్లాంట్ ఏర్పాటు చేయాలన్నారు. మెడికల్ కళాశాలలను పిపిపి పద్ధతిలో కాకుండా, ప్రజల ఆరోగ్య బద్రత, వైద్య సేవలు అందించడం కోసం ప్రభుత్వమే కొన సాగించాలని డిమాండ్ చేశారు. ఆసియాలో అతి పెద్ద టమోటా మార్కెట్ లో రైతులకు గిట్టుబాటు ధరలు అందించడం కోసం కోల్డ్ స్టోరేజిలు, పుల్ప్ తయారీ యూనిట్లు ఏర్పాటు చేయాలన్నారు. జిల్లా కన్వీనర్ రమణా రెడ్డి మాట్లాడుతూ హంద్రీనీవా కాలువను పూర్తి స్థాయిలో తంబళ్ళ పల్లె, మదనపల్లె నియోజక వర్గాల్లో అను సంధానం చేయాలని డిమాండ్ చేశారు. అప్పుడే రైతుల సాగునీటి సమస్యకి పరిష్కారం లబిస్తుందన్నారు. విద్యార్థులకు పూర్తిస్థాయిలో ఫీజు రీయంబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయాలని కోరారు. అలాగే అన్నమయ్య జిల్లాలో పరిశ్రమలను నెలకొల్పి రైతులకు నిరుద్యోగులకు ఉపాధి కల్పన చెప్పటాలన్నారు. రాయల సీమలో పెండింగ్లో ఉన్న ప్రాజెక్టులను సకాలంలో పూర్తి చేయాలని కోరారు. కో కన్వీనర్ హరి మాట్లాడుతూ ప్రస్తుతం రైతులు కష్టపడి పంటలు పండిస్తున్న వారికి సరైన గిట్టుబాటు ధరలు లభించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం రైతాంగం పై ప్రత్యేక శ్రద్ధను పెట్టి గిట్టుబాటు ధరలతో పాటు, ఉచిత పంటల బీమాను అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిస్టు మార్క్సిస్టు పార్టీ సభ్యులు పాల్గొన్నారు.

మీ డబ్బు మీ హక్కు మంచి అవకాశం

- అన్ క్లైమ్ డిపాజిట్లపై అవగాహన కార్యక్రమం
- కెనరా బ్యాంక్ మేనేజర్ కె.నరసింహ

విశాలాంధ్ర-ముద్దనూరు: ఆన్ లైన్ డిపాజిట్లకు మీ డబ్బు మీ హక్కు ద్వారా పరిష్కార మార్గం దొరికిందని ఈ పథకాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కెనరా బ్యాంక్ మేనేజర్ కె.నరసింహ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని ముద్దనూరు గ్రామంలో ఉన్న కెనరా బ్యాంక్ లో బ్యాంక్ ఖాతా వినియోగదారులకు అన్ క్లైమ్ డిపాజిట్ల పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు గత పది ఏళ్ల పైబడి డిపాజిట్లు ఉంటే వాటిని ఇప్పుడు వారి వారసులు తీసుకోవడానికి ఆర్బిఐ ఒక మంచి అవకాశం కల్పించిందని అన్నారు.ప్రజలకు తమ బ్యాంకుల్లో ఉన్న నిల్వలను తిరిగి పొందేందుకు ఇది అపూర్వమైన అవకాశం అని పేర్కొన్నారు. సి ఎఫ్ ఎల్ కౌన్సిలర్ గోవర్ధన్ మాట్లాడుతు ప్రస్తుతం డిపాజిట్ చేయదలచిన వారు తప్పనిసరిగా మీ అకౌంట్ కు నామినిని పెట్టుకోవలసి ఉంటుందని ఒకవేళ నామినిని పెట్టకపోతే పది సంవత్సరాల వరకు ఎలాంటి లావాదేవీలు జరగకపోతే ఆ నగదు డిఈఎఫ్ జమ చేయడం జరుగుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది సి ఎఫ్ ఎల్ కౌన్సిలర్ సి. రూప పాల్గొన్నారు.

డిప్యూటీ ఎంపీడీవోగా బాధ్యతలు చేపట్టిన నాగేంద్ర వరప్రసాద్ బాబు

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లె: లక్కిరెడ్డిపల్లె డిప్యూటీ ఎంపీడీవోగా బి.నాగేంద్ర వరప్రసాద్ బాబు సోమవారం బాధ్యతలు చేపట్టినట్లు ఎంపీడీవో రెడ్డయ్య మంగళవారం తెలియజేశారు. పెద్ద తిప్ప సముద్రం మండలంలో సీనియర్ అసిస్టెంట్‌గా పని చేస్తూ పదోన్నతి పై జివిఎస్‌డబ్ల్యూఎస్ డిప్యూటీ ఎంపీడీవోగా నాగేంద్ర వరప్రసాద్ బాబు లక్కిరెడ్డిపల్లికు వచ్చినట్లు తెలిపారు. మంగళవారం మండలంలోని అనంతపురం, కుర్నూతుల, పందిళ్ళపల్లె గ్రామ సచివాలయాలను తనిఖీ నిర్వహించి, సచివాలయ సిబ్బంది పనితీరు పై ఆరా తీసినట్లు డిప్యూటీ ఎంపీడీవో నాగేంద్ర వరప్రసాద్ బాబు తెలిపారు. ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించే విధంగా సచివాలయ సిబ్బంది అందుబాటులో ఉంటూ సమయపాలన పాటించాలని సూచించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, సచివాలయం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి క్రీడా పోటిల్లో ఉర్దూ విద్యార్థులు

విశాలాంధ్ర-వేంపల్లె: రాష్ట్ర స్థాయిలో జరిగిన క్రీడా పోటీల్లో ప్రభుత్వ ఉర్దూ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ చాటినట్లు అ పాఠశాల హెచ్ఎం ప్రసాద్ తెలిపారు. రాష్ట్ర స్థాయిలో అండర్ - 14 క్రీడా పోటిలకు వేంపల్లెకు చెందిన ప్రభుత్వ ఉర్దూ పాఠశాల విద్యార్థులు హాజరైనట్లు తెలిపారు. బాలుర విభాగంలో 8వ తరగతికి చెందిన మన్సూర్, బాలికల విభాగంలో బిందు మాధవి అనే విద్యార్థులు మూడవ స్థానంలో రాణించినట్లు తెలిపారు. అండర్ - 17 లో పదవ తరగతికి చెందిన నూరుల్లా అనే విద్యార్థి కూడ రాష్ట్ర స్థాయి పోటిల్లో రాణించినట్లు చెప్పారు. రాష్ట్ర స్థాయి క్రీడా పోటీల్లో రాణించిన విద్యార్థులను మంగళవారం పాఠశాల హెచ్ఎం ప్రసాద్, పిడిలు షాహిన్, సివిఎస్ రాయుడు లు అభినందించారు. తమ పాఠశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయి క్రీడాల్లో రాణించడం సంతోషంగా ఉందన్నారు.

ఘనంగా కాశినాయన ఆరాధన మహోత్సవం

విశాలాంధ్ర-మైలవరం: మండలంలోని వద్దిరాల గ్రామంలో మంగళవారం శ్రీశ్రీశ్రీ సద్గురు కాసినాయన ఆరాధన మహోత్సవమును ఘనంగా నిర్వహించారు. ఆరాధన మహోత్సవం పురస్కరించుకొని వచ్చిన కాశినాయన భక్తులకు దాత టీడీపి రాష్ట్ర నేత వెంపలాకు సూర్యా పెద్దిరాజు యాదవ్ ఆయన సతీమణి సునీత ఆర్థిక సౌజన్యంతో భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.అన్నదానం ఏర్పాటు చేసిన సూర్య దంపతులను పలువురు అభినందించారు. అనంతరం సుబ్బారెడ్డి బృందం కోలాటం అలరించింది. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

రక్షణ చట్టాల గురించి తప్పక తెలుసుకోవాలి

- రిమ్స్ ఎస్ఐ సుభాష్ చంద్రబోస్

విశాలాంధ్ర-కడప: రిమ్స్ ఎస్ఐ సుభాష్ చంద్రబోస్ రామకృష్ణ మఠం స్కూల్‌లో మంగళవారం అవగహన సదస్సు నిర్వహించారు. సమాజంలో జరిగే నేరాలు, మాదక ద్రవ్యాల వినియోగం వల్ల జరిగే నష్టాలు సైబర్ మోసాలు, రహదారి భద్రత నియమాల పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థి దశలో చదువుతోపాటు సమాజంలో చోటు చేసుకుంటున్న ప్రతి సంఘటన గూర్చి విపులంగా తెలుసుకోవాలి మరీ ముఖ్యంగా ఆడపిల్లలు సమాజంలో ఎదుర్కొంటున్న సమస్యలను ఏ విధంగా అధిగమించాలి, పోలీస్ వారి నుండి ఏ విధంగా సహాయం పొందాలి మొదలైన ప్రతి అంశం గురించి తెలుసుకోవాలని రిమ్స్ ఎస్.ఐ తెలిపారు.ఫోన్ వినియోగించే సమయంలో కూడా అప్రమత్తంగా ఉండాలని మాయ మాటలు, ప్రలోభాలకు గురి చేసే వారి చేతుల్లో చిక్కుకోవద్దని మన భవిష్యత్తు మనకు ప్రధానమని మనపై నమ్మకాన్ని పెట్టుకొని జీవిస్తున్న తల్లిదండ్రుల ఆశలను నెరవేర్చాలని తెలిపారు. మనం చదువుకునే విద్యాసంస్థకు, మన కుటుంబానికి మంచి పేరు తీసుకువచ్చేలా వ్యవహరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్యంగా బాలికలకు ఏవైనా బ్యాడ్ టచ్ సంఘటనలు ఎదురైనపుడు ఎలా స్పందించాలి, సైబర్ మోసాలకు బలికాకుండా ఎలా జాగ్రత్తలు తీసుకోవాలి, మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే దుష్ఫలితాలు మరియు వాటి వల్ల వ్యక్తిగత మరియు సామాజిక జీవితంపై కలిగే ప్రభావాలను గురించి విద్యార్థులకు వివరించారు. ఈ అవగాహన కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో భద్రతపై అవగాహన పెంపొందించి, ఏవైనా ఘటనలు ఎదురైతే ఏ విధంగా పోలీసు వారికి సమాచారం 112 , 1930 ద్వారా అందించాలి మరియు సహాయం పొందాలి అని, మహిళల భద్రత కోసం ఏర్పాటు చేసిన శక్తి టీం వివరాలు, వారి విధులు వివరించారు.

పర్యావరణ పరిరక్షణ చెట్ల పెంపకంతోనే సాధ్యం

విశాలాంధ్ర-మైలవరం: పర్యావరణ పరిరక్ష ణ చెట్ల పెంపకంతోనే సాధ్యమని గౌతమి మహిళా ఇంజనీరింగ్ కళాశాల డైరెక్టర్లు సి. నాగూర్, బైరెడ్డి రవీంద్రారెడ్డిలు పేర్కొన్నారు. మంగళవారం జమ్మలమడుగు మండలంలోని గూడెం చెరువు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రొద్దుటూరుకు చెందిన గౌతమి మహిళా ఇంజనీరింగ్ కళాశాల విద్యా ర్థులు ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో చెట్లు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ రవీంద్రారెడ్డి మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకున్నప్పుడే అనారోగ్యాలు దరిచేరవని ఎక్కడైతే అపరిశుభ్రత ఉంటుందో అక్కడ అనారోగ్యంతో కూడుకున్న వ్యక్తులు ఉంటారన్నారు. విద్యార్థులు మన ఇంటిలో పరిశుభ్రతను ఎలా కలిగి ఉంటామో బయట ప్రాంతంలో అలాగనే పరిశుభ్రతగా ఉండేందుకు కృషి చేయాలనీ సూచించారు. ముఖ్యంగా పాఠశాల ఆవరణంలో చెట్లు నాటే కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం శుభ పరిణామమన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కవిత కల్పవల్లి మాట్లాడుతూ గౌతమి మహిళా ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ద్వారా తమ పాఠశాలలో పచ్చదనం పరిశుభ్రత భాగంగా చెట్లు నాటే కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం హర్షనియమన్నారు. సేవా దృక్పథాన్ని కలిగి ఇలాంటి ఎన్నో కార్యక్రమాలు నిర్వహించాలని అకాక్షించారు. అనంతరం గౌతమి మహిళా ఇంజనీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ పిఓలు స్వరూప్ మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ క్యాంపును ఇంకా ఐదు రోజులు ఉంటుందన్నారు. మూడవ రోజు అయిన బుధవారం మెడికల్ క్యాంపు నిర్వహిస్తామని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ కళాశాల ఎన్. ఎస్.ఎస్ పిఓ లు శ్రీనివాసులు, సింధూజ, ఆ పాఠశాల ఉపాధ్యాయులు గురు కుమార్, శర్మ, రామయ్య, శంకర్ రెడ్డి, విద్యాసాగర్, ఎన్ఎస్ఎస్ విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రాజెక్టు కుడికాలువను పరిశీలించిన అధికారులు

విశాలాంధ్ర-గాలివీడు: వెలిగళ్ళు రిజర్వాయర్ కుడికాలువను ప్రాజక్టు డివిజనల్ ఇంజనీర్ శిరీష్‌కుమార్ మంగళవారం పరిశీలించారు. పరిశీలనలో భాగంగా కాలువ పక్కన రైతులు తమ పొలాలకు వెళ్లే ప్రాంతాల్లో ఎక్కడ ఇబ్బందులు ఉన్నాయో గుర్తించి, ఆ ప్రాంతాల్లో బ్రిడ్జిలు నిర్మించేందుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపుతున్నట్లు అధికారులు తెలిపారు. తదుపరి గుండ్లచెరువు గ్రామ పరిసరాల్లో వెలిగల్లు రిజర్వాయర్ కాలువ నుంచి ఊరిన నీళ్లు కల్లాల్లోకి చేరుతున్న విషయంపై పరిశీలన నిర్వహించారు. ఈ సమస్యను పరిష్కరించేందుకు అక్కడ కల్వర్ట్ సైడ్‌వాల్ నిర్మాణానికి ప్రతిపాదనలు పంపినట్లు ప్రాజెక్టు అధికారులు తెలిపారు. సర్పంచ్ ఉమామహేశ్వరి, పంచాయతీ సెక్రటరీ మదన కుమార్, గ్రామ రైతులు పాల్గొన్నారు.

గుండెపోటుతో పాత్రికేయుడు మధుసూదన్ నాయుడు మృతి

విశాలాంధ్ర-రాజంపేట: ఆంధ్రప్రభ దినపత్రిక రాజంపేట టౌన్ రిపోర్టర్ కొమ్మినేని మధుసూధన్ నాయుడు మంగళవారం మృతి చెందారు. సోమవారం మధ్యాహ్నం రామ్ నగర్ లో వారి స్వగృహంలో గుండె పోటు రావడంతో వారి కుటుంబ సభ్యులు రాజంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అక్కడి నుండి మేరుగు అయిన వైద్యం కోసం కడప రిమ్స్ హాస్పిటల్‌కి తరలించడం జరిగింది. మంగళవారం కడప రిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుది శ్వాస విడిచారు. విషయం తెలుసుకున్న వెంటనే ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి పల్లెటి రామసుబ్బారెడ్డి హాస్పిటల్ వద్దకు చేరుకుని దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. వారి కుటుంబ సభ్యులకు అన్ని విధాలుగా ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. రాజంపేట ఏపీయూడబ్ల్యూజే కమిటీ సభ్యులు కడప రిమ్స్ ఆస్పత్రి వద్దకు వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన మరణం పత్రికా రంగానికి, రాజంపేట ప్రాంతానికి తీరని లోటని పలువురు సంతాపం తెలిపారు.

ప్రమాదకరమైన ఇనుప కేసింగ్ తొలగింపు

విశాలాంధ్ర-గాలివీడు: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల సమీపంలో ఉన్న ప్రమాదకరమైన ఇనుప కేసింగ్ ను స్థానికుడు ఆవుల విష్ణువర్ధన్ రెడ్డి సహకారంతో తొలగించారు.గతంలో ఈ ఇనుప కేసింగ్ కారణంగా పలువురు వాహనదారులు ప్రమాదాలకు గురైన సంగతి తెలిసిందే. ఇదే విషయమై పదేపదే అధికారులు,ప్రజా ప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ ఫలితం లేకపోవడంతో పరిస్థితి తీవ్రతను గమనించి ఆవుల విష్ణువర్ధన్ రెడ్డి స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రూ.4000 తన స్వంత నిధులతో ఇనుప కేసింగ్ పైపు తొలగించారు.దీంతో ఆప్రాంతంలో ప్రమాదాల జరిగే ముప్పు తప్పిందని ప్రయాణికులు, స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు. ప్రజాశ్రేయస్సు కోసం ఇలాంటి సామాజిక సేవ కార్యక్రమాన్ని చేపట్టడం పలువురికి ఆదర్శంగా నిలుస్తోందని స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేసి,విష్ణువర్ధన్ రెడ్డిని అభినందించారు.

కడప ఎమ్మెల్యే ఆదేశాలతో మూడు కరెంటు స్తంభాలు ఏర్పాటు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్: కడప ఎమ్మెల్యే మాధవి రెడ్డి తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు జిల్లా అధ్యక్షులు రెడ్డప్ప గారి శ్రీనివాసులు రెడ్డి ఆదేశాలతో మూడు కరెంటు స్తంభాలను ఏర్పాటు చేయించామని 28వ డివిజన్ తెలుగుదేశం పార్టీ యువ నాయకులు అబ్దుల్లా తెలిపారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ. గతంలో 28వ డివిజన్ లోని కటిక వీధి బుచ్చరా సీట్ లో గత కొన్ని రోజులుగా కరెంటు తీగలు కింద వేలాడుతూ ఉండడం వలన సమస్యను కడప ఎమ్మెల్యే మాధవి రెడ్డి దృష్టికి తీసుకెళ్లామని ఆమె అధికారులతో మాట్లాడి ప్రజలకు ఇబ్బంది కలగకుండా ఉండేందుకు మూడు కరెంట్ స్తంభాలను ఏర్పా టు చేసి ఆ వీధిలో వీధి దీపాలను కూడా ఏర్పాటు చేయడం సంతోషదగ్గ విషయమ న్నారు. డివిజన్‌లో ఏ ఒక్క చిన్న సమస్య ఎమ్మెల్యే దృష్టికి తీసుకు వెళ్లిన వెంటనే ఆమె వెంటనే స్పందిస్తున్నారని తెలిపారు. ఈ కరెంటు స్తంభాలు నాటడం వలన మా వీధిలో నివసించే ప్రజలు ఆమెకు కృతజ్ఞతలు తెలుపుతున్నారని తెలిపారు.

రైతుల సంక్షేమం కోసమే రైతన్న మీకోసం

- టిడిపి మండల కన్వీనర్ చిన్న పాపిరెడ్డి

విశాలాంధ్ర-మైలవరం: రాష్ట్రంలోని రైతులందరి కోసం సంక్షేమం కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రైతన్న మీకోసం కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు మండల టిడిపి కన్వీనర్ ధన్నవాడ చిన్న పాపిరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం సాయంకాలం మండలంలోని దన్నవాడలో చిన్న పాపిరెడ్డి మాట్లాడుతూ ప్రతి రైతు ఇంటికి వెళ్లి ప్రభుత్వం నుంచి అందుతున్న సంక్షేమ పథకాలను ప్రజాప్రతినిధులు అధికారులు అధికారులు వివరించడం జరుగుతొందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పంచ సూత్రాలైన నీటి భద్రత, డిమాండ్ ఆధారిత వ్యవసాయ ఆధారిత పంటలు, పరిశ్రమలు, ప్రపంచ మార్కెట్ పై అవగాహన కల్పించడం జరుగుతుందని వాటిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.అలాగే 2024 -25 రబి సాగు పంటలపై రైతుల నుంచి అభిప్రాయ సేకరణ చేసి పకృతి వ్యవసాయం వైపు నడిపించేలా రైతులను చైతన్య పరుస్తామన్నారు జమ్మలమడుగు నియోజకవర్గంలో టిడిపి ఇన్చార్జ భూపేష్ రెడ్డి,ఎమ్మెల్యే ఆది రైతుల సమస్యల పరిస్కారం కోసం నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు.

సేవలో సాటి.. మానవత్వంలో మేటి

- ఆదర్శంగా నిలుస్తున్న వివేకానంద ఫౌండేషన్ సంస్థ
- పదిహేను ఏళ్లుగా సామాజిక సేవలు

విశాలాంధ్ర-బి.కోడూరు: అదొక మారుమూల కుగ్రామం. అతి సామాన్యమైన పేద కుటుంబంలో జన్మించాడు ఆ యువకుడు. చదువుకోవడానికి ఆర్థిక పరిస్థితులు అడ్డంగా మారిన తన జీవిత లక్ష్యాన్ని సాధించడానికి చిన్న చితక పనులు చేసి విద్యను అభ్యసించాడు. తాను చదువుతున్న సమయంలోనే స్వామి వివేకానందుడి గురించి తెలిసి తన జీవితం తన కోసం కాదని, నలుగురికి మంచి చేయడం కోసం ఉపయోగపడాలని నిర్ణయించుకొని 2010 జనవరి 12 వ తేదీన ఒక స్వచ్ఛంద సేవా సంస్థను స్థాపించాడు ఆ యువకుడు. ఒక వైపు సేవలు చేస్తూనే కేంద్ర ప్రభుత్వ ఉద్యోగం సాధించాడు. తనకు వచ్చే జీతంలో సగభాగాన్ని సమాజ సేవకు కేటాయించాడు. సేవ చేయడానికి పేదరికం, వయస్సు, ఉద్యోగం ఇవేవి అడ్డం కాదని, మంచి మనసుంటే చాలు అని నిరూపిస్తున్నాడు. గత పదిహేను ఏళ్లుగా అలుపెరుగకుండా అనాథలకు, పేదలకు, విద్యార్థులకు ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తూ ఆదర్శంగా నిలుస్తున్న ఆ యువకుడే పాపిజెన్ని రామకృష్ణారెడ్డి. తన లాంటి భావజాలం కలిగిన 64 మంది సభ్యులతో, స్వచ్ఛందంగా సాయం చేసే దాతల సహకారంతో వివేకానంద ఫౌండేషన్ సంస్థ చేస్తున్న సేవా కార్యక్రమాలు ఇవి...

- ప్రతి ఏటా చలికాలంలో అనగా నవంబర్ నెలలో రోడ్ల మీద ఉండే అభాగ్యులకు దుప్పట్లు పంపిణీ చేసి ఆసరాగా నిలుస్తున్నారు. ఇప్పటివరకు దాదాపు - వేల మంది నిరాశ్రయులకు దుప్పట్లు అందించి తమ సేవాభావం చాటుకున్నారు.
- దాదాపు 64 మంది అనాథలకు అన్నీ తామై సంప్రదాయ పద్ధతిలో అంత్యక్రియలు నిర్వహించి ఆత్మ బంధువులయ్యారు.
- ఫ్రీజర్ బాక్సు, వైకుంఠ రథం ఏర్పాటు చేసి పేదల అంతిమసంస్కారాలకు సహకారం అందిస్తున్నారు.
- ఆకలితో అల్లాడేవారికి అన్నదానాలు చేస్తూ ఆకలి తీరుస్తున్నారు.
- కష్టాలతో సతమతమవుతున్న నిరుపేదలకు నిత్యావసర సరుకులు ఇస్తూ భరోసా కల్పిస్తున్నారు.
- 67 ప్రభుత్వ పాఠశాలల్లోని 3182 మంది విద్యార్థులకు బ్యాగులు, పుస్తకాలు వంటి విద్యా సామాగ్రి పంపిణీ చేశారు.
- పదోతరగతి విద్యార్థులకు 4700 కెరీర్ గైడెన్స్ పుస్తకాలను, పరీక్షా సామాగ్రిని పంపిణీ చేశారు.
- పేద విద్యార్థులకు చదువుపరంగా తమ వంతు సహాయం చేసి బాసటగా నిలుస్తున్నారు.
- యువతలో, విద్యార్థుల్లో మానవతా విలువలు పెంపొందించాలని 180 పైగా వ్యక్తిత్వ వికాస సదస్సులు నిర్వహించారు.
- తొమ్మిది, పది, ఇంటర్ పిల్లలకు తల్లిదండ్రుల ప్రాముఖ్యత గురించి తెలిసేలా వ్యాసరచన పోటీలు నిర్వహించి బహుమతులను అందజేస్తున్నారు.
- వివేకానంద బోధనలతో కూడిన 4800 పుస్తకాలను పంపిణీ చేశారు.
- విజ్ఞాన దీపిక, కలాం-సలాం, సేవాంజలి అనే పుస్తకాలను రూపొందించి 2500 మందికి ఉచితంగా అందచేశారు.
- గ్రామాల్లో యువత సహకారంతో గ్రంథాలయాలు ఏర్పాటు చేస్తున్నారు.
- రక్తదానం పట్ల చైతన్యం తీసుకువస్తున్నారు.
- ఆపదలో, అత్యవసర పరిస్థితుల్లో ఉన్న వారికి రక్తం సమకూరుస్తున్నారు.
- గ్రామాల్లో, ప్రభుత్వ కార్యాలయాల్లో శ్రమదానం చేసి మొక్కలు నాటి, సంరక్షిస్తున్నారు.
- ఏటా వివేకానందుడి జయంతిని చాలా ఘనంగా జరుపుతున్నారు. సమాజంలోని స్ఫూర్తి వంతమైన 470మందిని గౌరవంగా సత్కరించారు.
- నిరుపేదలు కలిగిన రామాయ్యపల్లె, వరికుంట్ల కాలనీల్లో పలు సేవలు చేస్తున్నారు. నిత్యావసరాలు, బట్టలు, చెప్పులు, దుప్పట్లు వంటివి అందిస్తున్నారు.
- కరోనా సమయంలో 136కుటుంబాలకు నిత్యావసర వస్తువులు అందచేశారు.
- కాశినాయన మండలంలోని ఓబులాపురం గ్రామం సమీపంలో సగిలేరు నది ఒడ్డున వివేకానంద సేవాశ్రమం ఏర్పాటు చేసి అనాథలకు ఉచితంగానే ఆశ్రయం కల్పిస్తున్నారు.
- ఇప్పుడు సేవాశ్రమంలో 30మంది అభాగ్యులకు సేవలు అందిస్తున్నారు.
- వీరు చేస్తున్న సేవలకు జిల్లా, రాష్ట్ర స్థాయిలో వందకు పైగా పురస్కారాలు అందాయి.

పదిహేనవ వార్షికోత్సవ వేడుకలకు ఏర్పాట్లు:

నిస్వార్థంగా గత పదిహేను సంవత్సరాలుగా చేస్తున్న వీరి సేవలను స్ఫురించేలా డిసెంబర్ 14వ తేదీ ఆదివారం రోజున పదిహేనవ వార్షికోత్సవాన్ని చేయటాన్నికి వివేకానంద సేవాశ్రమంలో అన్ని ఏర్పాట్లు చేశారు.. ఈ సందర్భంగా సంస్థ సేవలపై డాక్యుమెంటరీ వీడియోను ప్రదర్శించనున్నారు. నేటి భావితరాలకు స్ఫూర్తిదాయకంగా ఉండేలా ఒక ప్రత్యేకమైన పుస్తకాన్ని ఆవిష్కరించనున్నారు. ప్రతిభ కలిగిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేయడం, ఆత్మీయులకు సత్కారాలు చేయటం, పలు సాంస్కృతిక కార్యక్రమాలు వంటివి నిర్వహించనున్నారు.

అభాగ్యులకు ఆశ్రయమిస్తాం

- పాపిజెన్ని రామకృష్ణారెడ్డి, వ్యవస్థాపకులు, **వివేకానంద సేవాశ్రమం**

ఆదరణ లేని అభాగ్యులకు, వృద్ధులకు, వికలాంగులకు మరియు అంత్య దశలో ఉన్నవారికి ఆహారంతో పాటు ఆప్యాయతను పంచుతున్నాము. మా సేవాశ్రమంలో ఆశ్రయం కల్పించి కొత్త జీవితాన్ని ఇస్తాం. దాతల సహాయంతో అన్ని రకాల వసతులు సమకూర్చుకున్నాం. భవిష్యత్తులో మరిన్ని సేవలు చేసేందుకు కృషి చేస్తాం. సభ్యుల, దాతల, ఆత్మీయుల సహకారం మరువలేనిది.

'కృత్రిమ' యుగం

- మెదడుకు మేత
- సాంకేతిక బోధ
- మానవ మేధస్సుకు ప్రత్యామ్నాయం
- ఆలోచించే యంత్రాల యుగం

విశాలాంధ్ర-పులివెందుల: కృతయుగంలో మొదలైన కాలమానం కలియుగంలో కృత్రిమ దశకు చేరింది. తాజా యుగంలో ప్రపంచాన్ని ఊపేస్తున్న పదం 'కృత్రిమ మేధ' మానవ మేధస్సును అనుకరించగల కంప్యూటర్లు, రోబోలు, సాఫ్ట్‌వేర్‌లు వంటి సాంకేతిక పరికరాల సమాహారం ఇది. మనిషి మాదిరిగా ఆలోచించే, నేర్చుకునే, నిర్ణయాలు తీసుకునే సామర్థ్యం కలిగిన యంత్రాలు ఇవి. కృత్రిమ మేధ సాయంతో వైద్య, వ్యవసాయ, వ్యాపార, విద్య రంగాలలో విప్లవాత్మక మార్పులు చోటుచేసుకుంటున్నాయి. రోగాల నిర్ధారణ, పంటల అంచనా, ట్రాఫిక్ నియంత్రణ, డేటా విశ్లేషణ వంటి ఎన్నో పనులు క్షణాల్లో పూర్తవుతున్నాయి. కస్టమర్ సేవలు, మొబైల్ అప్లికేషన్లు, వాయిస్ అసిస్టెంట్లు వంటి రోజువారీ అవసరాల్లో కూడా ఇది భాగమవుతోంది.

ప్రధాన విధానాలు:

కృత్రిమ మేధస్సు మూడు ప్రధాన విధానాలపై ఆధారపడి ఉంది. యంత్ర అధ్యయనం, లోతైన అధ్యయనం, సహజ భాషా ప్రక్రియ, వీటిలోని సాంకేతికతలతో యంత్రాలు మానవుల మాదిరిగా భాషను అర్థం చేసుకుని ప్రతిస్పందించగలుగుతున్నాయి.

నిపుణుల మాటల్లో..

కృత్రిమ మేధ వినియోగం జాగ్రత్తగా జరగాలి. ఎందుకంటే సాంకేతిక అభివృద్ధితో పాటు భద్రతా సమస్యలు, ఉద్యోగ అవకాశాల తగ్గుదల వంటి సవాళ్లు కూడా ఎదురుకావచ్చు. సరైన నియంత్రణతో వినియోగిస్తే ఇది మానవ అభివృద్ధికి గొప్ప సాధనమవుతుందని నిపుణులు సూచిస్తున్నారు.

ఆంధ్రావనిలో 'బోధ' మార్పు

ప్రాచీన గ్రంథాల్లో మనుషుల జీవితాన్ని నాలుగు యుగాలుగా వర్ణించారు. కృత, త్రేత, ద్వాపర, కలి. అందులో కృతయుగం పవిత్రత, సత్యం, ధర్మం, సహజజీవనానికి ప్రతీకగా నిలిచింది. ఈ యుగంలో మనిషి ప్రకృతితో ఏకీభవించి జీవించేవాడని పురాణాలు చెబుతాయి. అదే యుగం నేటి కాలంలో కొత్త నిర్వచనంతో ముందుకు వస్తోందని విమర్శకులు వ్యాఖ్యానిస్తున్నారు. కృతయుగంలో రాజులు ప్రజలను స్వయంగా కలుసుకుని ధర్మబద్ధంగా పాలించేవారని ఇతిహాసాలు చెబుతాయి. నేటి పరిస్థితుల్లో ఆ సత్యధర్మాలు తిరిగి రావాలి అని పౌర సమూహాలు కోరుతున్నాయి. ప్రకృతికి దగ్గరగా ఉన్న జీవనశైలి, వాస్తవ సమస్యలకు సూటి పరిష్కారాలు, పరిపాలనలో నిజాయితీ తిరిగి స్థాపించాల్సిన అవసరం ఉంది.

ప్రజాభిప్రాయం

అభివృద్ధి పేరుతో కృత్రిమ ప్రయోగాలు కాకుండా, జీవనానికి అవసరమైన నీరు, విద్య, వైద్యం, వ్యవసాయం వంటి అసలు అంశాలపై దృష్టి పెట్టాలి" అని ప్రజలు అభిప్రాయపడుతున్నారు.

మదనపల్లి జిల్లా విజయోత్సవ ర్యాలీ

విశాలాంధ్ర-మదనపల్లె: మదనపల్లి జిల్లా విజయోత్సవ ర్యాలీ స్థానిక టిప్పు సుల్తాన్ కాంప్లెక్స్ నుంచి ప్రారంభమై సంఘం ఫంక్షన్ హాల్ ఎన్టీఆర్ సర్కిల్ అనిబీసెంట్ సర్కిల్ బెంగళూరు బస్టాండు టౌన్ బ్యాంక్ సర్కిల్ చిత్తూరు బస్టాండ్ సర్కిల్ నిమ్మనపల్లి సర్కిల్ మీదుగా తిరిగి సిటిఎం రోడ్డు మీదగా అంబేద్కర్ సర్కిల్‌కు చేరుకోవడం జరిగింది. ఈ కార్యక్రమం బిఎస్పి రాష్ట్ర అధ్యక్షుడు బందెల గౌస్ గౌతమ్ కుమార్ అధ్యక్షతన జరిగింది అనంతరం అంబేద్కర్ సర్కిల్ లోని అంబేద్కర్ గారికి పూలమాలేసి నివాళులర్పించి అనంతరం బహిరంగ సభ నిర్వహించడం జరిగింది. ఈ బహిరంగ సభలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ అన్నమయ్య జిల్లా సంయుక్త కార్యదర్శి తోపు కృష్ణప్ప నియోజకవర్గ కార్యదర్శి కే మురళి ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ఎం సాంబశివ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు యమల సుదర్శన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు రెడ్డి సాహెబ్ అంబేద్కర్ సేన నాయకులు ముత్యాల మోహన్ బహుజనసేన నాయకులు చందు తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా సిపిఐ జిల్లా సంయుక్త కార్యదర్శి తోపు కృష్ణప్ప మాట్లాడుతూ మదనపల్లి జిల్లా సాధన సమితి మదనపల్లి జిల్లా సాధన పొలిటికల్ జేఏసీ ఆధ్వర్యంలో 633 రోజులు అనేక రూపాలలో ఉద్యమాలు నిర్వహించడం జరిగిందన్నారు. గత వైసీపీఉద్యమకారుల పట్ల నిర్లక్ష్యంగా నిర్బంధాలు దాడులు అవహేళనలు అవమానాలు అక్రమ కేసులు గృహనిర్బంధాలు చేసిన మనో ధైర్యంతో అనేక పోరాటాలు రాజీలేకుండా కొనసాగించడం వల్ల మదనపల్లి జిల్లా ఉద్యమం రాష్ట్ర స్థాయికి చేరుకొందన్నారు. అప్పటి ప్రతిపక్ష పార్టీ ప్రస్తుత అధికార పార్టీ దృష్టికి పోయి మదనపల్లి ప్రాంత ప్రధాన ఎజెండా ప్రజల ఆకాంక్ష మదనపల్లి జిల్లా అని గుర్తించి ఆనాడు పెద్దలు చంద్రబాబు మినీ మహానాడులో హామీ ఇవ్వడం జరిగిందన్నారు. ఎన్నికల ప్రచారంలో ప్రధాన అజెండగా పెట్టుకొని బెంగళూరు బస్టాండ్ లో హామీ ఇవ్వడం జరిగిందన్నారు. కడప టు బెంగళూరు రైలు మార్గాన్ని ఏర్పాటు చేయాలని టమోటా ప్రాసెసింగ్ ఆధారిత పరిశ్రమ ఏర్పాటు చేయాలన్నారు. మదనపల్లి జిల్లా సమగ్ర అభివృద్ధి కోసం మరిన్ని పోరాటాలు చేస్తామని వారు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు మాధవ్ రెడ్డి గంగాధర్ తిరుమల తదితరులు పాల్గొన్నారు.

దేవాదాయ శాఖ అభ్యంతరాల స్వీకరణ

విశాలాంధ్ర-రామసముద్రం : దేవాదాయ శాఖ అభ్యంతరాలను స్వీకరిస్తున్నట్లు ఈవో రమణ తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని ఉలపాడు పంచాయతీ దిన్నిపల్లి గ్రామంలో వెలిసిన శ్రీ సంతాన వేణుగోపాలస్వామి ఆలయాన్ని దేవాదాయ శాఖలో చేరుస్తున్నట్లు తెలిపారు. అభ్యంతరాలు ఉంటే ఎవరైనా తెలపాలని కోరారు.

బేస్ బాల్ రాష్ట్రస్థాయి పోటీలలో సిల్వర్ మెడల్ సాధించిన అంకాలమ్మ గూడూరు విద్యార్థి

విశాలాంధ్ర -సింహాద్రిపురం : రాష్ట్రస్థాయి బేస్ బాల్ పోటీలలో పాల్గొని భాను ప్రకాష్ సిల్వర్ మెడల్ సాధించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అరుణ కుమారి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర స్థాయి అండర్ 14 బేస్ బాల్ పోటీలు చిత్తూరు జిల్లా పలమనేరులో నవంబర్ 29, 30 డిసెంబర్ 1వ తేదీ వరకు జరిగిన పోటీలలో పాల్గొని మా పాఠశాల విద్యార్థి సిల్వర్ మెడల్ సాధించారన్నారు ప్రతి విద్యార్థి విద్యతోపాటు ఆటపాటల్లో కూడా పాల్గొని అందులో కూడా ప్రావిణం పొందాలన్నారు. క్రీడలు మానసిక ఉల్లాసానికి తోడ్పడతాయన్నారు. విద్యార్థిని పాఠశాల ఉపాధ్యాయులు ,గ్రామస్తులు అభినందించారు.

ఎంపీడీఓ డ్రామా... జీతాలు లేక ఇబ్బందుల్లో కార్మికులు

విశాలాంధ్ర-మదనపల్లె : మదనపల్లి ఎంపీడీఓ తాజ్ మస్రుర్ సెక్రటరీ ని నియమించకుండా డ్రామాలు ఆడడం తో పాశుద్ధ్య కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కురవంక పంచాయతీ సెక్రటరీని ఇటీవల జిల్లా పంచాయతీ అధికారి సస్పెండ్ చేశారని, అయితే ఇప్పటి వరకు నూతన సెక్రటరీ నియమించలేదని,కొత్త పంచాయతీ కార్యదర్శిని ఎప్పుడు నియమిస్తారని,గత మూడు నెలలుగా పెండింగులో ఉన్న వేతనాలను ఎప్పుడు చెల్లిస్తారని మంగళవారం ఎంపీడీవో కార్యాలయం వద్ద కురవంక వార్డు మెంబర్లతో కలిసి పారిశుద్ధ్య కార్మికులు నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ఎంపీడీవో తాజ్ మాస్రూర్ కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వార్డు మెంబర్లు కృష్ణమూర్తి, నాగరాజులు మాట్లాడుతూ కురవంక గ్రామ పంచాయతీలో 12 వార్డుల్లో పారిశుద్ధ్య కార్మికులు విధులు నిర్వర్తిస్తున్నారన్నారు.వీరితోపాటు వీధిలైట్లు,బిల్ కలెక్టర్,వాటర్ మ్యానుతో కలిపి ఇద్దరు ఆటో డ్రైవర్లు పనిచేస్తున్నారన్నారు.గత మూడు నెలలుగా పారిశుద్ధ్య కార్మికులకు జీతాలు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు.ఎంతో అభివృద్ధి సాధిస్తున్న కురవంక పంచాయతీకి సెక్రటరీని నియమించకుండా ఎంపీడీవో సాకులు చెబుతున్నారని,ఇది సమంజసం కాదన్నారు.వెంటనే కురవంక పంచాయతీకి సెక్రటరీ నియమించి పారిశుద్ధ్య కార్మికులకు వేతనాలు అందేవిధంగా కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో పారిశుద్ధ్య కార్మికులునారాయణమ్మ, రవణమ్మ,రాధాకృష్ణ,రెడ్డెమ్మ,అంజి,సురేష్,చంద్రకళ,లక్ష్మీదేవి,సరోజమ్మ,కుమార్, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

దేవులపల్లి భాస్కర్ రెడ్డి ఆచూకీకి ముమ్మర గాలింపు చర్యలు

విశాలాంధ్ర-పీలేరు: దేవులపల్లి భాస్కర్ రెడ్డి ఆచూకీ ఎక్కడ అని కుటుంబ సభ్యులు పోలీసులు గాలింపు చర్యలు ముమ్మరం చేస్తున్నారు. కుటుంబ సభ్యులు తెలిపిన సమాచారం మేరకు వివరాలు ఇలా వున్నాయి. నవంబర్ 24న పీలేరు పట్టణం బోడుమల్లువారిపల్లి పంచాయతీ తిరుపతి మార్గంలోని కృష్ణానగర్ లో వున్న తమ ఇంటి నుండి తమ తండ్రి డి.భాస్కర్ రెడ్డి (73) అదృశ్యమయ్యారు. ఈ విషయమై పీలేరు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా 28న మిస్సింగ్ కేసు నమోదు చేశారు. దీంతో కుటుంబ సభ్యులతో కలిసి పీలేరు పోలీసులు అదృశ్యమైన డి.భాస్కర్ రెడ్డి ఆచూకీ కోసం గాలింపు చర్యలు చేపట్టారు. తిరుపతి, తిరుమల ప్రాంతాల్లో డి.భాస్కర్ రెడ్డి కి సంబంధించిన బంధువులను తమదైన శైలిలో పోలీసులు విచారించారు. తిరుపతి నగరం డి.ఆర్ మహల్ వెనుక ఎస్టివి నగర్‌లో ఉన్న డి.భాస్కర్ రెడ్డికి నాలుగవ తమ్ముడు ప్రాపర్టీ వాల్యువేటర్ డి.శ్రీనివాసులు రెడ్డి ఇంటి వద్ద నవంబర్ 24న రాత్రి సమయం 8:15 నుండి 8:30 మద్యలో ఆటో దిగినట్లు నవంబర్ 30 తేదీన ఉదయం 11 గంటలకు సిసి పుటేజి దృశ్యాలు ఆధారంగా తన తండ్రిని హెడ్ కానిస్టేబుల్ మణి సమక్షంలో గుర్తించినట్లు కుమారుడు శ్యామ్ రెడ్డి తెలిపారు. అనంతరం తన తండ్రి ఆచూకీ కోసం మరింత గాలింపు చర్యలు ముమ్మరం చేయాలని, రోజువారీ అనారోగ్యం కారణంగా మందు బిల్లలు వాడుతున్న తన తండ్రి 8 రోజులుగా ఎలా వున్నారో.. ఆయన ఆరోగ్య పరిస్థితి ఎలా ఉందో తెలుసుకోవాలని పోలీసులను కోరినట్లు ఆందోళన వ్యక్తం చేశారు. మరింత చొరవ తీసుకొని వీలైనంత త్వరగా తమ తండ్రి ఆచూకీని కనిపెట్టి తమకు అప్పగించాలని పోలీసులను కోరుతున్నట్లు తెలిపారు.

వ్యక్తి ప్రాణాలు కాపాడిన యువత

విశాలాంధ్ర-గుర్రంకొండ : నాలుగు రోజుల నుంచి వర్షాలు ఏకధాటిక కురుస్తున్నడంతో బాటసారి రోడ్డు పక్కల మూర్చవేధితో శ్రుహతప్పి పడిపోవడం గమనించిన గుర్రంకొండ యువత తెలియడంతో తమ సొంత ఆటోలో వెళ్లి అతనికి ప్రథమ చికిత్స చేయించి ప్రాణాలు కాపాడంతో కోలుకున్న వ్యక్తి కృతజ్ఞతలు తెలిపాడు నేటి సమాజంలో ఇలాంటి యువత ఉండడం పదిమందికి సహాయపడడం తోటి మానవునికి తోడుగా నిలచడం సంతోషదాయకమని గ్రామస్తులు కొనియాడారు.

ఇంటి స్థలలాకు దరఖాస్తు అవకాశం కల్పించండి

విశాలాంధ్ర-మదనపల్లె : మాజీ సైనికులకు ఇంటి నివేశ స్థలము, రూ.5లక్షల ఆర్థిక సహాయం కోసం ఆన్లైన్లో దరఖాస్తు చేసుకొనే సదుపాయం కల్పించాలని మదనపల్లి డివిజన్ మాజీ సైనికులు సంఘం అధ్యక్షులు కంచర్ల శ్రీనివాసులు నాయుడు డిమాండ్ చేశారు .దీనిపై మదనపల్లి సబ్ కలెక్టరును కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కంచర్ల శ్రీనివాసులు నాయుడు మాట్లాడుతూ మాజీ సైనికులకు 5 సెంట్లు ఇంటి నివేశ స్థలము, రూ. 5 లక్షల ఆర్థిక సహాయం కొరకు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకొను సదుపాయం కల్పిం చాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వం పేదలకు ఇంటి స్థలము, గృహ నిర్మాణం కొరకు ఆర్థిక సహాయం కల్పిస్తున్నారని,గ్రామ, వార్డు సచివాలయాల్లో మాజీ సైనికులు దరఖాస్తు చేసుకోవడానికి సదు పాయం లేదన్నారు. దేశం కోసం ఎన్నో యుద్ధాలలో, ఆపరేషన్లలో పోరాడి పదవీ విరమణ పొందామని గుర్తు చేశారు. మాజి సైనికులకు జి.ఒ ప్రకారము 5 ఎకరాల మెట్ట లేక 2.5 ఎకరాల మాగాణి, 2 కుంటల ఇంటి స్థలం కేటాయించాలని ఉన్నా, అది కాగితాలకే పరిమితమైందన్నారు. కావున మాజీ సైనికులకు దరఖాస్తు చేసుకొనుటకు ప్రత్యేక ఆప్షన్ ఏర్పాట్లు చేయాలన్నారు. త్రిసభ్య కమిటీలో ఉన్న మంత్రి నారా లోకేష్ బాబు, మంత్రులు పొంగూరు నారాయణ, పయ్యావుల కేశవ్ మాజీ సైనికులకు ప్రత్యేక ఏర్పాటుకు సిఫారసు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సైనికులు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

వంకాయతో రైతులకు లాభాలు.. కేజీ ధర 50 నుంచి 70

విశాలాంధ్ర-గుర్రంకొండ : రైతులకు వంకాయి ధరలు పెరగడంతో అధిక లాభాలు ఆర్జిస్తున్నారు ఆగస్టు నెలలో నాటిన వంకాయ పంటలకు నవంబర్ డిసెంబర్లో అత్యధిక ధరలు పలకడంతో రైతులలో ఆనంద వ్యక్తం అవుతున్నది తక్కువ వంకాయ పంట సాగు చేయడంతో ఈ ధరలు కనబడుతున్నాయని రైతులు వాపోతున్నారు.

నాటుకోడి మాంసానికి గిరాకీ వేళ..నాటుకోడి కేజీ ధర రూ.500

విశాలాంధ్ర-గుర్రంకొండ : నాటు కోళ్ల పెంపకదారులకు ప్రభుత్వం సబ్సిడీలుతో పాటు అనేక రకాల రాయితీలు కూడా అందిస్తున్నాయి గతంలో కోడి పిల్లలను వెలుగు మహిళా మండల ద్వారా ఉచితంగా అందించేవారు అయితే ప్రస్తుతం నాటు కోళ్ల మాంసానికి గిరాకీ పెరగడంతో కిలో 500 చొప్పున మార్కెట్లో పలుకుతున్నది నాటు కోళ్ల పెంపకం పై యువత కూడా ఎక్కువ ఆకర్షితులై చిన్నపాటి కోళ్ల ఫారాలను వేసి నిరుద్యోగాన్ని నిర్మిచిన్నపాటి కోళ్ల ఫారాలను వేసి నిరుద్యోగాన్ని నిర్మూలించుటకు ముందడుగు వేస్తున్నారు.

నమ్మి మోసపోయాను ఆయనతో ప్రాణహాని ఉంది రక్షణ కల్పించండి

విశాలాంధ్ర- పీలేరు : నమ్మించి పెళ్లి చేసుకుని మోసం చేశాడని అతని నుండి నాకు ప్రాణహాని ఉంది నన్ను కాపాడండి అంటూ పోలీసులకు ఫిర్యాదు చేసిన ఘటన కె.వి పల్లి మండలంలో చోటు చేసుకుంది.పీలేరు నియోజకవర్గంలోని కె.వి పల్లి మండలం మారెళ్ళ గ్రామం నల్ల కమ్మి రెడ్డి గారి పల్లికి చెందిన ఉప్పుతోళ్ల బలరాం, శ్రీదేవి దంపతుల కుమార్తె శ్రావణి(24)అయిన అదే గ్రామానికి చెందిన జయ చంద్రారెడ్డి కుమారుడు నందకుమార్ రెడ్డి ఇద్దరం కుటుంబ సభ్యులకు తెలియకుండా అతను చెప్పిన మాయమాటలు నమ్మి ప్రేమించి పెళ్లి చేసుకున్నాను. వారం రోజుల తర్వాత అతనికి రెండు పెళ్లిళ్లు జరిగినట్టు వారిద్దరికి మోసం చేసినట్లు కూడా తెలిసింది.రెండు పెళ్లిళ్లు చేసుకున్నట్టు నాకు ఎందుకు చెప్పలేదు అంటూ ప్రశ్నించాను. దాంతో ప్రతిరోజు మద్యం సేవించి నన్ను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నాడని మా కుటుంబ సభ్యులకు ఫోన్ చేసి నేను మా గ్రామానికి వచ్చేసాను. తను నాకు తగ్గ వ్యక్తి కాదని తెలుసు కున్నాను. అతను ప్రతిరోజు ఫోన్ చేసి నన్ను చంపేస్తానంటూ బెదిరింపులకు పాల్పడు తున్నాడు. అతని నుండి నాకు ప్రాణహాని ఉంది నన్ను కాపాడాలని పోలీసులకు ఫిర్యాదు చేసింది.

మిట్స్‌లో విద్య లక్ష్మి పోర్టల్ ద్వారా లభించే విద్యా రుణాలపై అవగాహన

విశాలాంధ్ర-మదనపల్లె: మదనపల్లె సమీపంలోని (మదనపల్లె ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్) మిట్స్ డీమ్డ్ టు బీ యూనివర్సిటీ నందు స్కాలర్ షిప్స్ విభాగం వారు యూనివర్సిటీ విద్యార్థులకు విద్య లక్ష్మి పోర్టల్ ద్వారా లభించే విద్యా రుణాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక ఎస్.బీ.ఐ బ్యాంకు మేనేజర్ రుస్తుమ్ ఖాన్ పాల్గొన్నారు. కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ తక్కువ వడ్డీ రేట్లతో ప్రభుత్వం అందిస్తున్న విద్యా రుణాల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్య లక్ష్మి పోర్టల్ ద్వారా రుణ దరఖాస్తు ప్రక్రియ పారదర్శకంగా, సులభంగా ఉండటంతో పాటు విద్యను నిరవధికంగా కొనసాగించేందుకు ఇది ఎంతగానో సాయపడుతుందని తెలిపారు. విద్య లక్ష్మి పోర్టల్ ద్వారా ఒక్కో విద్యార్థికి ?7.5 లక్షల వరకు ఎలాంటి గిరవు లేకుండానే ఆధార్, పాన్ మరియు మంచి సిబిల్ స్కోర్ ఆధారంగా విద్యా రుణాలు పొందవచ్చని వివరించారు. విద్యార్థులకు ఉపయోగకరమైన సమాచారం అందించినందుకు యూనివర్సిటీ యాజమాన్యం బ్యాంక్ అధికారులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కాలర్షిప్ విభాగాధిపతి డాక్టర్ ఆతహర్ సమీనా ఖాన్ విద్యార్థులు పాల్గొన్నారు.

నకిలీ మద్యం కేసులో జయచంద్రారెడ్డిని వదిలేసి జోగి రమేష్ ను అరెస్ట్ చేయడం దారుణం

విశాలాంధ్ర-మదనపల్లె: నకిలీ మద్యం కేసులో అసలైన దోషి జయచంద్రారెడ్డిని వదిలేసి మాజీ మంత్రి, బిసి వైసిపి నేత జోగి రమేష్, జోగి రాములను అరెస్ట్ చేయడం రాజకీయ కుట్రలో భాగమే అని మదనపల్లె వైసిపి సమన్వయకర్త నిసార్ అహమ్మద్ ఆరోపించారు. తంబళ్లపల్లె కోర్టు వద్ద ఎమ్మెల్యే ద్వారకానాథ్ రెడ్డి తోకలిసి జోగి రమేష్ ను కలవడానికి నిసార్ అహమ్మద్ వెళ్ళారు. ఈ సందర్భంగా నిసార్ అహమ్మద్ మాట్లాడుతూ ములకలచెరువు నకిలీ మద్యం కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న టిడిపి నాయకులు జయచంద్రారెడ్డిని ఇప్పటి వరకు అరెస్ట్ చేయకపోవడంలో వున్న కారణాలు ఏమిటని ప్రశ్నించారు. జయచంద్రారెడ్డి అసలు సూత్రధారి అంటూ సాక్షాత్తు టిడిపి వారే సోషల్ మీడియాలో పోస్టులు పెట్టారని ఆరోపించారు. సిఎం చంద్రబాబునాయుడు కు వ్యతిరేకంగా మాట్లాడారనే అక్కసుతో జోగి రమేష్ ను అక్రమ కేసులో ఇరికించి కోర్టుల చుట్టూ తిప్పుతున్నారని ఆరోపించారు. జోగి రమేష్, జోగి రాము పైన కుట్ర పూరితంగా కేసులు నమోదు చేసారని సిట్ దర్యాప్తు వద్దని సిబిఐ తో దర్యాప్తు చేయించి నిజాన్ని నిగ్గు తేల్చటానికి కూటమి ప్రభుత్వం సిద్ధం కావాలని సూచించారు. కోర్టులు, దర్యాప్తు సంస్థలపై మాకు అపార నమ్మకం వుందని సిబిఐ దర్యాప్తుతోనే అసలు దోషులు బయటకు వస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నేడు మార్కెట్ యార్డ్ వైస్‌చైర్మన్‌గా బసిరెడ్డి రవీంద్రారెడ్డి ప్రమాణస్వీకారం

విశాలాంధ్ర-బి.కోడూరు: బద్వేల్ పట్టణంలో నేడు జరుగు మార్కెట్ యార్డ్ కమిటీ ప్రమాణ స్వీకారోత్సవాల్లో భాగంగా బసిరెడ్డి రవీంద్రారెడ్డి బద్వేల్ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేయబోతున్నా రు. పోలిరెడ్డి, హుస్సేనయ్య, కృష్ణారెడ్డి, శంకర్ రెడ్డి, రవీంద్రారెడ్డి నరసింహారెడ్డి, వెంకటరెడ్డి, వినోద్, రామచంద్రారెడ్డి, పలువురు మిత్రులు, అభిమానులు, స్నేహితులు అంతా మంచి జరగాలని కోరుకుంటూ రవీంద్రారెడ్డికి శుభాకాంక్షలు తెలపడం జరిగింది.

తాత్కాలిక ఉపాధ్యాయులుగా పనిచేయుటకు దరఖాస్తు

విశాలాంధ్ర-నందలూరు: మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో తాత్కాలిక ఉపాధ్యాయులుగా పనిచేయుటకు మండల విద్యా వనరుల కేంద్రంలో ఈనెల 4 వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని మండల విద్యాశాఖ అధికారులు నాగయ్య, అనంత కృష్ణలు తెలిపారు. వీరు మాట్లాడుతూ టంగుటూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎస్జిటిగా, నందలూరు జిల్లా పరిషత్ ఉర్దూ ఉన్నత పాఠశాలలో భౌతిక శాస్త్రం (ఉర్దూ), జీవ శాస్త్రం (ఉర్దూ) ఉపాధ్యాయులుగా పని చేయుటకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఎస్జీటీలకు పదివేలు, స్కూల్ అసిస్టెంట్లకు 12వేల 500 రూపాయలు జీతం సమగ్ర శిక్ష ద్వారా ఇవ్వడం జరుగుతుందన్నారు.

ప్రమాణస్వీకారానికి భారీ ఎత్తున రితీశ్ అభిమానులు

విశాలాంధ్ర-బి.కోడూరు: బద్వేల్ నియోజక వర్గంలో జరగబోవు మార్కెట్ యార్డ్ చైర్మన్, మార్కెట్ యార్డ్ కమిటీ ప్రమాణ స్వీకారం చేయనున్నారు, కావున ఈ ప్రమాణ స్వీకా రానికి బారి ఎత్తున బద్వేల్ నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న రితీశ్ రెడ్డి అభిమానులు, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, తెలుగుదేశం, జనసేన, బీజేపీ కార్యకర్తలు హాజరు కావాలని రితీశ్‌రెడ్డి యువసేన అధ్య క్షుడు గొడి వినోద్ కుమార్ రెడ్డి పిలుని చ్చారు. అదే విధంగా రితీశ్ యువసేన స భ్యులు మనోజ్‌కుమార్ యాదవ్, ప్రవీణ్ కు మార్ రెడ్డి, వెంగరాయుడు, భారీ ఎత్తున రి తిష్ యువసేన తరువున నాయకులు హాజ రు అయ్యే విధంగా ఏర్పాట్లు చేస్తున్నారు.

ప్రపంచ వికలాంగుల దినోత్సవం సదస్సు వాయిదా

విశాలాంధ్ర-గోపవరం: బద్వేలు పట్టణంలో 07 తేదీన జరగవలసిన ప్రపంచ వికలాంగుల దినోత్సవం సదస్సును అనివార్య కారణాలవల్ల వాయిదా వేయడమైనదని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఇండ్ల ఓబులేసు తెలియజేశారు. సిద్ధవటం రోడ్డులో ఉన్న మార్కెట్ యార్డులో సంఘం సభ్యులు సమావేశం జరిగింది అనంతరం ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. బాలు గౌరవ సలహాదారులు, ఆహ్వానితులు రమణ, దివ్యాంగుల పోరాట సమితి బద్వేల్ పట్టణ కమిటీ అధ్యక్షులు గొడుగునూరు బాలరాజు ప్రధాన కార్యదర్శి చింతకుంట రఫీ పట్టణ,ఉపాధ్యక్షులు ఖాదర్బాషా సహాయ ఉపాధ్యక్షులు కదిరుల్ల, కోశాధికారి కేసీ మౌలాలి,సభ్యులు హుస్సేన్, లక్ష్మీ పాలెం గుర్రయ్య, పాల్గొన్నారు.

ఉపాధి పనులలో అవకతవకలు లేకుండా నాణ్యతగా చేయాలి

- ఉపాధి కూలీల సంఖ్యను పెంచండి - డ్వామా పిడి వెంకటరత్నం

విశాలాంధ్ర- సుండుపల్లె: ఉపాధి పనులలో ఆకుతో లేకుండా నాణ్యతగా చేయాలని, ఉపాధి కూలీల సంఖ్యను పెంచాలని డ్వామా పిడి వెంకటరత్నం తెలిపారు. మంగళవారం మండలంలోని బలిజపల్లి సమీపంలో ఉపాధి పనులను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వీలైనన్ని ఎక్కువ పనులను ఉపాధిలో కల్పిస్తూ రైతులకు ఉపయోగపడేలా పనులు చేయించాలని ఆదేశించారు. ఉపాధి కూలీలను పెంచి, ఉపాధిలో ఎక్కడ అవకతవకలకు చోటు ఇవ్వకుండా జాగ్రత్తలు వహించాలన్నారు. గతంలో కంటే ఉపాధి కూలీని పెంచిన విషయాన్ని కూలీలకు తెలియజేయాలన్నారు. అనంతరం హాజరును పరిశీలించారు. శ్రీ శక్తి భవనంలో మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల ఫీల్డ్ అసిస్టెంట్లతో సమావేశం నిర్వహించారు. రికార్డులు పక్కాగా ఉండేలా జాగ్రత్తలు వహించాలన్నారు. ఉపాధి కూలీలతో ఈ కేవైసీ పూర్తి చేయించాలన్నారు. ఈ కేవైసీ చేసిన వారికే ఉపాధి పనులు ఉంటాయని చేయని వారిని తొలగించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీవో మాలిక్ భాష సిబ్బంది పాల్గొన్నారు.

రహమతుల్లాను పరామర్శించిన ఇంచార్జ్ మేయర్

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్: కడప నగర పాలక సంస్థల పని చేస్తున్న రహమతుల్లా (మున్నా)ను మంగళవారం ఇంచార్జ్ మేయర్ ముంతాజ్ బేగం, కార్పొరేటర్లు అజుమతుల్లా ఖాన్, సమ్మెట బసవరాజు మాజీ కార్పొరేటర్ వల్లిలు పరామర్శించారు. వారు మాట్లాడుతూ గత కొద్ది కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న కడప నగరపాలక సంస్థ మేయర్ పేషీ ఉద్యోగి రహమతుల్లా (మున్నా) అనారోగ్యం కారణంగా ఇంట్లో ఉన్నారని తెలిసి పరామర్శించామని తెలిపారు. త్వరగా కోలుకోవాలని భగవంతుని ప్రార్థిస్తున్నామని తెలిపారు.

తుఫాన్ కారణంగా అప్రమత్తం చేసిన నాయకులు

విశాలాంధ్ర-రైల్వేకోడూరు: మండలంలో మూడు రోజులుగా కురుస్తున్న దిత్వా తుఫాన్ కారణంగా స్థానిక ప్రజలను వైసిపి సీనియర్ నాయకులు పంజం వేణుగోపాల్ రెడ్డి, జెడ్పిటిసి పాలెంకోట రత్నమ్మ,గిరిజన సంక్షేమ సంఘం నాయకులు పాలెంకోట చంద్రయ్య అప్రమత్తంగా ఉండాలని స్థానికులకు సూచించారు. అనంతరాజుపేట గ్రామపంచాయితీ పరిధిలోని రామయ్యపాలెం ఎస్టీ కాలనీకి వెళ్లే ప్రధాన రహదారిలో శేషాచలం అటవీ ప్రాంతం నుంచి ప్రవహిస్తున్న గుండాలేరు పై 30 లక్షల రూపాయలు జడ్పీ నిదులతో పూర్తి చేసిన లో లెవల్ బ్రిడ్జిని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. తుఫాన్ కారణంగా వాగులు వంకల చెరువుల వద్దకు వెళ్లరాదని స్థానికులను అప్రమత్తం చేశారు.మీకు మేము అండగా ఉంటాం అని స్థానికులకు భరోసా ఇచ్చారు.

మైదుకూరు నియోజకవర్గంలో స్మశానలకు మహర్దశ

విశాలాంధ్ర-మైదుకూరు: రాష్ట్రంలో దేశంలో ఎన్ఆర్ఈజిఎస్ నిధుల తో ఎవరు చేయని స్మశాన అభివృద్ధి పనులు చేపట్టిన ఎమ్మెల్యే ఎన్నికల హామీలు ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్న ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ ఇరవై లక్షలు నిధుల తో అభివృద్ధి చేసిన దయానఖాన్ పల్లె స్మశాన వాటికను ప్రారంభించిన ఎమ్మెల్యే గతంలో మనిషి మరణిస్తే అంత్యక్రియలు చేయాలంటే అవస్థలు పడాల్సిన పరిస్థితి. కొన్ని స్మశానలకు దారులు లేక ప్రజల అవస్థలు పడుతున్న పరిస్థితి పై ద్రుష్టి సారించిన ఎమ్మెల్యే నాగిరెడ్డి పల్లె స్మశానం దారి ఆక్రమించారనీ ఎమ్మెల్యేకు పిర్యాదు చేసిన మహిళలు సమస్య పరిష్కారం చేయాలనీ తహసీల్దార్ నరేంద్ర ను ఆదేశించిన ఎమ్మెల్యే మైదుకూరు నియోజకవర్గం లో మొదట 61 స్మశానాల అభివృద్ధి చేపట్టాము మైదుకూరు మండలంలో 13 స్మశాన వాటికల అభివృద్ధి చేస్తున్నాం అందులో మొదటిది నేడు ప్రారంభించాం. రాష్ట్రంలో దేశంలో ఎవరూ చేయని స్మశాన అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టాం మైదుకూరు నియోజకవర్గంలోని మిగతా 60 స్మశానాల అభివృద్ధి మార్చిలోపు పూర్తి కావాలి నియోజకవర్గంలో మొత్తం 600 స్మశానాలను అభివృద్ధి చేయాలన్న సంకల్పంతో ఉన్నాం.స్మశానాల అభివృద్ధి కోసం ఎంతో కృషిచేశాం. చనిపోయిన వ్యక్తి అంత్యక్రియలు ప్రశాంతంగా జరగాలన్నదే ఆశయంగా స్మశానాలను అభివృద్ధి చేస్తున్నాం. గ్రామాల్లో స్మశానాల దారులు స్మశాన వాటిక కబ్జా చేసిన పరిస్థితి. బ్రహ్మంగారిమఠంలో పెద్ద పంచాయతీ స్మశాన వాటిక కేవలం 40సెంట్లు మాత్రమే ఉండేది. సర్వే చేస్తే 10ఎకరాలు తేలింది. డయంకాన్ పల్లెలో స్మశాన వాటికను నిర్మించిన నాయకుడు కృష్ణారెడ్డికి అభినందనలు.ఇతర అభివృద్ధి పనుల కంట్రీ స్మశాన వాటికన్నా అభివృద్ధి చేస్తే స్థానిక నాయకుడికి మంచి పేరు వస్తుంది.స్మశాన వాటికల అభివృద్ధి పనులకు బిల్లులు రావన్న అపోహ నాయకుల్లో ఉండవచ్చు. ఎన్ఆర్ఈజీఎస్ నిధులు మార్చిలోపే ఖాతాలో జమవుతాయి. బ్రహ్మంగారిమఠం 13చాపాడు 11దువ్వూరు 9కాజీపేట 15మైదుకూరు 13మొత్తం 61స్మశానాలకు గాను నేడు ఒకటి ప్రారంభించాము.ఐదేళ్ల కాలంలో ప్రతి గ్రామంలో స్మశాన అభివృద్ధి చేసి సౌకర్యంగా ఉంచాలని నా ఆశయం. స్మశానం మంజూరు చేస్తే స్మశానానికి సర్వే చేసి హద్దులు ఏర్పాటు చేస్తారు తరువాత కబ్జా చేసే అవకాశం ఉండదు ప్రజలే అడ్డుకుంటారు. టీడీపీ నాయుకులు కార్యకర్తలు పాలుగొన్నారు.

అన్ని రంగాలనూ అభివృద్ధి చేస్తాం

విశాలాంధ్ర-రాయచోటి రూరల్: పట్టణంలోని మంత్రి క్యాంప్ కార్యాలయం నందు అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి అభివృద్ధి గురించి జిల్లా అధికారులు, మున్సిపల్ అధికారులు రెవెన్యూ అధికారులతో సమావేశమైన మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి. ఆయన మాట్లాడుతూ జిల్లా కేంద్రం రాయచోట లో చేపట్టవలసిన అభివృద్ధి కార్యక్రమాలపై అధికారులకు దిశా నిర్దేశం చేశారు. జిల్లా కేంద్రం అభివృద్ధి చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సాకారం ఎంతవరకైనా ఉంటుందని ఆయన అన్నారు. కాబట్టి రాయచోటి లో ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తేవాలని ఆయన అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ శ్రీనివాసులు అన్ని మండలాల ఎమ్మార్వోలు మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన ఉండాలి

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లి: సైబర్ నేరాలు పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని లక్కిరెడ్డిపల్లి సి.ఐ. వెంకట కొండారెడ్డి పేర్కొన్నారు. అన్నమయ్య జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు మంగళవారం ఆయన మండల పరిధిలోని కోనంపేట గ్రామంలో సచివాలయం నందు ప్రజలకు ప్రస్తుతం జరుగుతున్న రోడ్డు ప్రమాదాలు, దొంగతనాలు, మహిళలపై జరుగుతున్న దాడులు, సైబర్‌నేరాలు, అసాంఘిక కార్యకలాపాల గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రోడ్డుపైన ప్రయాణించేటప్పుడు ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలని, అలాగే వాహనాలకు తగిన అర్హత పత్రాలు కలిగి ఉండాలన్నారు. ఎవరైనా గుర్తుతెలియని వ్యక్తులు తమ మొబైల్ కు ఫోన్ చేసి మేము బ్యాంకు నుంచి ఫోన్ చేస్తున్నామని ఓటిపి చెప్పమని అడిగితే చెప్పకూడదన్నారు. వెంటనే పోలీసులను సంప్రదించి సమాచారాన్ని అందించాలన్నారు. కోనంపేట సర్పంచ్ లక్ష్మీ నారాయణ, దప్పేపల్లి సర్పంచ్ కేశవయ్య, గ్రామ పెద్దలు, సచివాలయ సిబ్బంది, మహిళలు పాల్గొన్నారు.

నేడు మెప్మా -మెగా జాబ్ మేళా

- పోస్టర్ ఆవిష్కరించిన మంత్రి

విశాలాంధ్ర- రాయచోటి రూరల్: పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) అధ్వర్యంలో పట్టణ ప్రాంతలైన రాయచోటి, మదనపల్లి, రాజంపేట మునిసిపాలిటి లలోని నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి మెప్మా అధ్వర్యంలో తొలిసారిగా మహిళా సంఘాల సభ్యుల పిల్లలు భవిష్యత్తుని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం ఒక కుటుంబం ఒక పారిశ్రామికవేత్తగా తయారు చేయడంలో భాగంగా మెప్మా సంస్థ "నిపుణ" సంస్థతో ఒప్పందం కుదుర్చుకుని 15 కంపెనీలతో మెప్మా అధ్వర్యంలో జిల్లా స్థాయిలో మెగా జాబ్ మేళా నిర్వహించనుంది. బుధవారం ఉదయం 9.00 గంటలకు శ్రీ సాయి ఇంజనీర్ కాలేజీ, స్టేట్ గెస్ట్ హౌస్ ఎదురుగా, మాసాపేట, రాయచోటిలో జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు.

వెలిగల్లు ప్రాజెక్టు కాలువకు గండి కొట్టిన వారిపై చర్యలు

- సిపిఐ రాయచోటి నియోజకవర్గ కార్యదర్శి సిద్దిగాళ్ల శ్రీనివాసులు

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లె: వెలిగల్లు ప్రాజెక్టు కాలువకు గండి కొట్టిన ఘటనపై వెంటనే చర్యలు తీసుకోవాలి సిపిఐ రాయచోటి నియోజకవర్గ కార్యదర్శి సిద్ధిగాల్ల శ్రీనివాసులు, మంగళవారం కాల్వకు గండి కొట్టిన ప్రాంతాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వెలిగల్లు ప్రాజెక్టు ప్రజల నీటి అవసరాలను తీర్చేందుకు, వ్యవసాయానికి 24వేల ఎకరాలకు, సాగునీరు అందించేందుకు నిర్మించిన అత్యంత కీలకమైన సౌకర్యం. ఇటువంటి ప్రాజెక్టులకు హాని కలిగించే చర్యలు ప్రజల హక్కులను, రైతుల భవిష్యత్తును నేరుగా దెబ్బతీస్తాయి అన్నారు. ఇప్పటికే వెలిగల్లు ప్రాజెక్టు ప్రధాన కాలువకు కొంతమంది గండి కొట్టినట్లు వెలుగులోకి వచ్చిన విషయం తీవ్రంగా ఖండించదగినది. ఈ చర్య వల్ల కాలువ వ్యవస్థ దెబ్బతినడమే కాకుండా, కిందివైపు ఉన్న పలుచోట్ల సాగునీటి సరఫరా అంతరాయం కలగే ప్రమాదం ఉంది. ఈ ఘటనపై సంబంధిత అధికార విభాగాలు వెంటనే దర్యాప్తు జరిపి, బాధ్యులైన వ్యక్తులను గుర్తించి చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వ ఆస్తుల నాశనం రాష్ట్ర అభివృద్ధిపై నేరుగా ప్రభావం చూపుతుంది. ఇటువంటి చర్యలను అరికట్టేందుకు ఉదాహరణాత్మక శిక్షలు తప్పనిసరిగా అమలు చేయాలి. అలాగే, వెలిగల్లు ప్రాజెక్టు కాలువల వద్ద భద్రతా చర్యలు పెంచి, నిరంతర పర్యవేక్షణను బలోపేతం చేయాలని సంబంధిత అధికారుల నిర్లక్ష్యం పై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని. ఈ ప్రాజెక్టు ప్రజల నీటి హక్కు కోసం, రైతుల భవిష్యత్తు కోసం వెలిగల్లు వంటి ప్రాజెక్టులను రక్షించడం మనందరి బాధ్యత. తెలుసుకొని భవిష్యత్తు ఇలాంటి పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ లకిరెడ్డిపల్లి మండల అధ్యక్షులు అవలకుంట నాగార్జున, సిపిఐ పందెలపల్లి, గ్రామ నాయకులు నాగేంద్ర, చరణ్, రైతులు పాల్గొన్నారు.